నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 4-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:163 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

మన సంరక్షణ కొరకై
తనువుల పోనాడినట్టి త్యాగధనాలిన్
మనమున దలచుచు జరుపుము
తనరెడి జాతీయ భద్రతా దివసంబున్ !

(మార్చి 4 జాతీయ భద్రతా దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

పాతమోద ప్రతికూలం
ప్రజల్లోనా ఇంకా పోలే
కొత్తమోద అనుకూలం
కొంతే ఇంకా పూర్తి రాలె
అధికారం ప్రతిపక్షం
అందరికీ సంధికాలం
గ్రహించక పయనిస్తే
గల్లంతే ముందుకాలం

-వేల్పుల నారాయణ
9440433475

అయోధ్య రామాలయంపై దాడికి ఉగ్రవాదుల కుట్ర.. భగ్నం చేసిన పోలీసులు..!

న్యూఢిల్లీ, మార్చి 3:అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టార్గెట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు.

రెహ్మాన్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టార్గెట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు.

అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

ఎస్ఎల్‌బిసి ప్రమాద ఘటన.. హైకోర్టులో విచారణ

హైదరాబాద్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎస్ఎల్‌బిసిలో ప్రమాదం జరిగి దాదాపు పది రోజులు అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఘటన స్థలికి వెళ్లి సహాయకచర్యలకు పరిశీలించారు. మరోవైపు కొందరు ప్రతిపక్ష నేతలు ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. తాజాగా ఈ ప్రమాద ఘటన హైకోర్టుకు చేసింది. ఎస్ఎల్‌బిసి ఘటనపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ అనే సంస్థ టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లని సురక్షితంగా బయటకు తీసుకురావాలి అంటూ.. ఈ పిల్‌ను దాఖలు చేసింది.ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా కార్మికుల ఆచూకీ తెలియకపోవడాన్ని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. అయితే దీనిపై తెలంగాణ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్(ఎజి) సుదర్శన్ రెడ్డి తమ వాదనలు వినిపించారు. ఆర్మీ, సింగరేణి రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలను పరిశీలిస్తుందని చెప్పి వివరాలను హైకోర్టు నమోదు చేసి.. పిల్‌పై విచారణను ముగించింది.

కృష్ణా జలాలను ఎపి తరలించుకుపోతున్నది చర్యలు తీసుకోండి- కేంద్రమంత్రి పాటిల్ కు రేవంత్ వినతి

హైదరాబాద్, మార్చి 3:కృష్ణానదీ జలాల కేటాయింపులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర జల శక్త మంత్రి సిఆర్ పాటిల్ ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ తో కలసి నేడు కేంద్రమంత్రిని రేవంత్ కలిశారు.. కృష్ణా జలాల కేటాయింపులలో ఇప్పటికే తెలంగాణకు అన్యాయం జరిగిందని వివరించారు. అలాగే ఎపి ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరాలు ఉన్నాయని, వెంటనే ఆ ప్రాజెక్ట్ ను నిలిపివేయాలని కోరారు.. గోదావరి జలాలలు కేటాయింపులు లేకుండానే ఎపి భారీ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపడుతున్నదని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే కేంద్ర జోక్యం చేసుకుని తమకు న్యాయ చేయాలని కోరారు.

ఇప్పటికే ఎపి కృష్ణా నది జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నదని, తాము ఎన్ని అభ్యంతరాలు చెప్పినా నీటి తరలింపు మాత్రం ఆగడం లేదని రేవంత్ చెప్పారు.సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ, సీతారామతో సహా తెలంగాణలో ఉన్న పలు ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్ర మంత్రితో కూడా చర్చించినట్లు రేవంత్ ఈ మీటింగ్ అనంతరం మీడియాకు తెలిపారు.

మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో ఏపీకి కేటాయించిన దానికంటే ఎక్కువ నీరు తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామని.. తప్పని సరిగా జోక్యం చేసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే.. ఏపీ ప్రభుత్వం చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరం వ్యక్తం చేశామని తెలిపారు. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని.. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెపుతోందని ప్రశ్నించారు.

కృష్ణా, గోదావరి జలాల్లో మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే వాళ్ల ప్రాజెక్టులను అంగీకరిస్తామని తేల్చి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి డీపీఆర్ ఏపీ ప్రభుత్వం ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారనన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా మంత్రితో చర్చించామని తెలిపారు. అలాగే.. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు ఇవ్వాలని అడిగామన్నారు.

మొత్తం ఐదు ప్రాజెక్ట్?లకు నిధులు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏపీ, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం.. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పామని పేర్కొన్నారు. దీంతో పాటుగా కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరామని చెప్పారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇస్తే.. బ్యారేజ్ కుంగడానికి బాధ్యులైన వారిపై మేం చర్యలు చేపడతామని అన్నారు.

కాంగ్రెస్ పెద్దలతో భేటి

ఈ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించే ఛాన్స్ ఉంది. ఇవాళ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన విషయం తెలిసిందే. ఈ నెల పది వరకు నామినేషన్లకు గడువు ఉంది. దీంతో అభ్యర్థుల ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్సీ ఎవరెవరికి, ఏ సామాజిక వర్గానికి ఇస్తే బాగుంటుందని అంశంపై చర్చించే అవకాశం ఉంది.

చంద్రబాబు తో పవన్ కళ్యాణ్ భేటి



అమరావతి, మార్చి 3:అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతోన్న వేళ అసెంబ్లీలోని సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్.. అసెంబ్లీ హాల్ నుంచి సిఎం చంద్రబాబుతో కలిసి ఆయన ఛాంబర్‌కు వెళ్లిన పవన్.. రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై సమావేశంలో చర్చించనట్టుగా తెలుస్తోంది..అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. ఇక, మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై ఈ భేటీలో చర్చకు వచ్చింది..

మరోవైపు, ఇప్పటికే ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ కూడా రావడంతో.. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైనా సీఎం , డిప్యూటీ సీఎంల మధ్య చర్చలు సాగినట్టుగా తెలుస్తోంది.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.. అయితే, మొత్తంగా అసెంబ్లీలోని చంద్రబాబు ఛాంబర్‌లో జరిగిన సీఎం, డిప్యూటీ సీఎంల సమావేశంఉ దాదాపు గంటపాటు జరిగింది.. అసెంబ్లీకి వైసీపీకి దూరంగా ఉండడం.. శాసన మండలికి మాత్రం హాజరుకావడంపైనా ఈ సమావేశంలో చర్చించినట్టుగా తెలుస్తోంది.

చిరుధాన్యాల సాగుకే అధిక ప్రాధాన్యత : కేంద్ర మంత్రి భగీరథ చౌదరి

హైదరాబాద్, మార్చి 3: చిరుధాన్యాల ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందని కేంద్ర వ్యవసాయ సహాయ శాఖ మంత్రి భగీరథ చౌదరి తెలిపారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు చిరుధాన్యాల సాగు వల్లే సాధించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం నాడు జాతీయ చిరుధాన్యాల కిసాన్ మేళాను నిర్వహించారు. భారతీయ చిరుధాన్యాల సంస్థ ఐసీఏఆర్ఐఎన్ఆర్ ఎన్ ఆర్ సంచాలకులు తార సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి భగీరథ చౌదరి మాట్లాడుతూ.. భారత్‌లో చిరుధాన్యాల సాగుకు వాతావరణ పరిస్థితులు, నేలలు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. కరోనా అనంతరం చిరుధాన్యాల ఉత్పత్తులకు అధిక డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో గల వివిధ రాష్ట్రాల నుంచి ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ సదస్సుకు హాజరు కావడం అభినందనీయమని కొనియాడారు. చిన్న కమతాలు ఉన్నాయని దిగులు చెందకుండా చిరుధాన్యాల సాగు మంచిగా పండించి అధిక ఉత్పత్తిదారులకు ఎక్కువ ధరలకు చెల్లించే వారికే విక్రయించాలని ఆయన సూచించారు. చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహించడం వల్ల పర్యావరణ పరిరక్షణ వేసవిలో సైతం వాతావరణంలో వచ్చే మార్పులను తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తుందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు చిరుధాన్యాల సాగు వరమని.. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అతి తక్కువ రసాయన ఎరువులు తప్పని పరిస్థితుల్లో వాడాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య అన్నారు. చిరుధాన్యాలకు జనాలు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, అధిక ధరలు దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. తక్కువ వర్షపాత కాల ప్రాంతాల్లో కూడా చిరుధాన్యాలు పండుతాయని తెలిపారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా చిరుధాన్యాల అధునాతన సాగు పద్ధతులు, ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్, మార్చి 3:మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు (45) అనారోగ్యంతో మృతిచెందారు. అతనికి సోమవారం నాడు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితో పాటు తోటి ఉద్యోగులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు మృతి బాధకరమని సంతాపం వ్యక్తం చేశారు. ఏపీవో అనీల్‌కుమార్, సుధాకర్, పిల్లి మధు, బబ్బురి ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు వెంకటేశ్ తదితరులు ఉన్నారు. చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి, పోచాగౌడ్, కమ్మరి సురేశ్, సంద్ర సుధాకర్, పిల్లి మధు, బబ్బురి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కేయూ దూరవిద్యలో ప్రామాణిక పుస్తకాలు.. అడ్మిషన్లు తీసుకున్న ప్రతీ విద్యార్థికి ఉచితం

హన్మకొండ, మార్చి 3కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ప్రామాణిక పుస్తకాలను ప్రచురిస్తుందని, అభ్యర్థులందరూ వాటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని కేయూ ఎన్‌డీఎల్‌సీఈ డైరెక్టర్, ప్రొఫెసర్ బి.సురేష్ లాల్ సూచించారు. ఇవాళ కేయూ దూరవిద్య కేంద్రంలో కొత్తగా తెచ్చిన సెమిస్టర్ పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీ ఈ సంవత్సరం నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో సెమిస్టర్ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. సెమిస్టర్ కోర్సులకు అనుగుణంగా నిపుణులైన ప్రొఫెసర్లు, అధ్యాపకులతో ప్రామాణిక గ్రంథాలను వెలువరించినట్లు తెలిపారు.

కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకున్న ప్రతీ విద్యార్థికి ప్రామాణిక పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ పుస్తకాలను తీసుకొని చదువుకోవాలన్నారు. గతంలో దూరవిద్య పుస్తకాలు చదివి అనేకమంది సివిల్ సర్వీస్‌తోపాటు గ్రూప్ 1, 2 ఇతర పోస్టులను సాధించారని వివరించారు. దేశంలోని అన్ని యూనివర్సిటీల కంటే కాకతీయ యూనివర్సిటీలో అతి తక్కువ ఫీజులతో డిగ్రీ ,పీజీతో పాటు ఇతర ప్రొఫెషనల్, సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు.

ఉత్తర తెలంగాణలోని పేరు ప్రఖ్యాతి గాంచిన కాకతీయ యూనివర్సిటీలో రెండో విడత అడ్మిషన్లు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. అడ్మిషన్లకు మార్చ్ 24 వరకు అపరాధ రుసుము లేకుండా గడువు ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాలు కేయూ దూరవిద్య కేంద్ర వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

ఎస్‌డీఎల్‌సీ ఆర్ట్స్ కోర్సుల కోఆర్డినేటర్ కొట్టే భాస్కర్ మాట్లాడుతూ.. తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులలో అత్యధికమంది చదివి ఉద్యోగాలు సాధించారని చెప్పారు. సెమిస్టర్ల వారీగా సెలబస్‌లో ప్రామాణిక గ్రంథాలను తెచ్చామన్నారు. నిపుణులైన అధ్యాపకులు పాఠ్య రచయితలుగా ఉన్నారని స్పష్టం చేశారు. అభ్యర్థులు పుస్తకాల చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీ బుక్స్ స్టోర్స్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ తాటికాయల కుమార్ పాల్గొన్నారు.

కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డులో నగేష్‌కు స్థానం.. సన్మానించిన సుమన్

మెదక్, మార్చి 3:మెదక్ పట్టణానికి చెందిన రెంజూకి షోటోకాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నగేశ్‌కు అరుదైన గౌరవం దక్కింది. కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డుగా చెప్పుకునే బోధి వరల్డ్ రికార్డ్స్‌లో ఆయన స్థానం సంపాదించారు. ఫిబ్రవరి 8వ తేదీన చెన్నైని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో ప్రపంచ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోధి వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో 3 వేల మంది కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

ఇందులో నగేశ్ వద్ద శిక్షణ పొందిన 40 మంది కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే కరాటేను వృత్తిగా భావించి కరాటేలో ఎంతోమందికి శిక్షణ ఇస్తున్న నగేశ్‌కు బోధి వరల్డ్ రికార్డులో స్థానం కల్పించారు.

కరాటే శిక్షణలో నగేశ్ గత 35 ఏండ్లుగా సేవలు అందిస్తున్నారు. మెదక్‌లో రెంజూకి షోటోకాన్ కరాటే క్లబ్ సంస్థను స్థాపించి తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వేలాది మంది యువకులకు కరాటేలో శిక్షణ అందించారు. ఈ క్రమంలోనే ఆయనకు బోధి వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించారు. ఈ క్రమంలోనే ఈ నెల 2న హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా బోధి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించిన నగేశ్‌ను పలువురు అభినందించారు.

మండుటెండలో రామగుండంలో రోడ్డు కోసం నిరసన..

కరీంనగర్, మార్చి 3:రామగుండం నగరపాలక సంస్థ 33వ డివిజన్ ఫ్లెవింక్లైన్ ఏరియాలో సోమవారం రోడ్డు కోసం మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ నిరసన దీక్ష చేపట్టారు. ఆయనకు మద్దతుగా బస్తీ వాసులు, మహిళలు తరలివచ్చి బైఠాయించారు. రామగుండం ఎమ్మెల్యే గాని, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి గానీ, ఇన్‌చార్జి కమిషనర్ గాని వచ్చి రోడ్డు నిర్మాణం కోసం హామీ ఇచ్చేవరకు నిరసన విరమించేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. మండుటెండలో సైతం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నడిరోడ్డు పైన కూర్చొని నిరసన ప్రదర్శన కొనసాగించారు.

శ్రామిక వర్గాల వృత్తి భద్రతకు పెద్దపీట వేయలేమా !

కడపటి వార్తల సారాంశం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల్లో నిమగ్నమై ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది విగతజీవులు అయ్యారనే వార్త విని అందరం షాక్‌కు గురి అవుతున్నాం. తాజాగా భద్రీనాథ్ సమీపాన మంచును తొలగించే పనిలో నిమగ్నమైన 55 మంది సిబ్బంది గ్రేసియర్ విరిగిపడిన ఘటనలో 55 మంది మంచులో చిక్కుకున్నట్లు, అందులో 50 మందిని కాపాడినట్లు, నలుగురు మరిగించి ఉంటారని, మరో ఐదుగురి ఆచూకీ కోసం వెతకడం కొనసాగడం కూడా ప్రస్తుత వార్తగా చూస్తున్నాం.

ఇలా పని ప్రదేశంలో లేదా పరిశ్రమల్లో పని చేస్తున్న శ్రామికులు భద్రత కొరవడిన కారణంగా పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురికావడం లేదా ప్రాణాలు సహితం కోల్పోవడం జరుగుతున్నది.

(04 మార్చి "జాతీయ భద్రత దినోత్సవం" సందర్భంగా)

జాతీయ భద్రత దినోత్సవం:

పని ప్రదేశాల్లో ఇలాంటి సంఘటనలను నివారించడానికి వృత్తిపరమైన భద్రత అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భావించి 04 మార్చి 1966న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడటానికి గుర్తుగా 1972 నుంచి ప్రతి ఏట "జాతీయ భద్రత దినోత్సవం" లేదా "నేషనల్ సేఫ్టీ డే"ను 04 మార్చిన నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వృత్తిపరంగా పని చేసే పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు జరిగినపుడు స్వల్ప నష్టాలు కూడా నమోదు కాకుండా ఉండడానికి కార్మికులు, భద్రతా చర్యలను పెంచడం, ఉద్యోగులు, పౌర సమాజానికి కనీస అవగాహన కల్పించడమే లక్ష్యంగా జాతీయ భద్రత దినోత్సవం జరుపుకోవడం కొనసాగుతున్నది. జాతీయ భద్రత దినోత్సవంతో పాటు "జాతీయ భద్రత వారోత్సవాల"(నేషనల్ సేఫ్టీ వీక్)"ను కూడా 04 మార్చి నుంచి 10 మార్చి వరకు నిర్వహిస్తున్నారు. వృత్తిపరమైన భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ జాగ్రత్తలు, సంబంధిత వర్గాలకు అవగాహనతో పాటు అవసర శిక్షణ కార్యక్రమాలను చర్చించడానికి జాతీయ భద్రత దినోత్సవ వేదికలు గత 54 ఏండ్లుగా ఉపయోగపడుతున్నాయి.

జాతీయ భద్రత దినోత్సవం-2025 ఇతివృత్తం:

2025 జాతీయ భద్రత దినోత్సవం ఇతివృత్తంగా "వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కీలకం వృత్తిపరమైన భద్రత, శ్రేయస్సు" అనబడే అంశాన్ని తీసుకోని భారత్ కలలు కంటున్న 2047 స్వాతంత్ర్య శతదినోత్సవం నాటికి నాటికి అభివృద్ధినచెందిన దేశంగా భారత్ నిలవడానికి భద్రత కూడా దోహదపడుతుందని ఆశాభావంతో ముందుకు సాగడం కొనసాగుతున్నది.

పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు వృత్తిపరమైన ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడం, కార్మిక కర్షకుల శ్రేయస్సుతోనే సుస్థిరాభివృద్ధి సుసాధ్యమని ప్రచారం చేయడం జరుగుతుంది. వృత్తి భద్రత పట్ల అవగాహన, పలు భద్రతా సంస్థల సమన్వయం, భద్రతకు సంబంధించిన చట్టాలు లేదా నియమనిబంధనలను అమలు పరచడం, పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి పలు భద్రతాపరమైన అంశాలను చర్చించడం జరుగుతుంది.

జాతీయ భద్రత దినోత్సవం/వారోత్సవాల్లో భద్రతకు కట్టుబడుతామని ప్రతిజ్ఞలు చేయించడం, భద్రతాపరమైన శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, భద్రత చర్యల గూర్చి పోటీల నిర్వహణ, భద్రతా పరికరాలు/అత్యవసర స్పందన/ప్రమాదంలో చిక్కిన ప్రజలను ఖాళీ చేయడం, ఆధునిక భద్రతా పద్ధతుల ప్రదర్శనలు, అత్యుత్తమ భద్రతా చర్యల ప్రచారం లాంటివి నిర్వహించడం జరుగుతుంది. పని ప్రదేశంలో భద్రత అనేది ఒక కనీస అవసరమని, భద్రత పరిజ్ఞాన ప్రచారాలు ముమ్మరం చేయడం కూడా ప్రధానమని అవగాహన కలిపించడం జరగాలి.

వృత్తి భద్రత విజ్ఞానం, చొరవ, కార్యక్రమాల్లో సాధారణ పౌర సమాజం కూడా పాల్గొనడం ఉత్తమమని, ఆరోగ్యకర సమాజ స్థాపనకు కార్మికం భద్రత పునాది అని తెలుసుకుందాం, సురక్ష భారత్ స్వప్నాలను సాకారం చేసుకుందాం.

డా॥ముద్ర మధుసూదన్ రెడ్డి
9949700037

కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ ఆధిక్యం ..

అమరావతి, మార్చి 3:కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తొలి రౌండ్ ముగిసే నాటికి సుమారు 9.980 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. 28 టేబుళ్ళ లో మొదటి రౌండులో 28,312 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి చెల్లుబాటు అయిన ఓట్లు 25242 . ఇక వాటిలో మొదటి రౌండ్‌లో ఆలపాటి రాజాకు 17, 194 ఓట్లు పోల్ కాగా, అతని సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ కు చెందిన కె.ఎస్.లక్ష్మణరావుకు 7,214 ఓట్లు ఓట్లు వచ్చాయి. ఇక తొలి రౌండ్ లో సుమారు 3070 ఓట్లు చెల్లకుండా పోవడం విశేషం..

ఇక ఏపీలోని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ముగ్గురు అభ్యర్థులు నువ్వానేనా అనేరీతి ఆధిక్యం ప్రదర్శిస్తున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు సరళిలో.. తొలిరౌండ్ ముగిసే సమయానికి త్రిముఖ పోటీలో ముగ్గురు అభ్యర్థులు నువ్వానేనా అనేరీతితో ఆధిపత్యంలో దూసుకు పోతున్నారు. ఈ స్థానానికి మొత్తం 19813 ఓట్లు పోలయ్యాయి.. ఇందులో పి అర్ టి యూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడుకి 7150 ఓట్లు పోలయ్యాయి. ఇక ఆయన సమీప ప్రత్యర్థి ఏపిటిఎఫ్,కూటమి మద్దతు ఇచ్చిన పాకలపాటి రఘువర్మకు 6790 ఓట్లు వచ్చాయి.. ఇక యూటిఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కే.విజయ గౌరి 5873 ఓట్లు లభించాయి.. తొలి రౌండ్ లో పి అర్ టి యూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు తన సమీప అభ్యర్థి పాకలపాటి రఘువర్మకంటే 360 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.. ఓట్ల లెక్కింపు నిబంధన ప్రకారం ఏ ఒక్క అభ్యర్థికి పోలైన ఓట్లలో 50 శాతం రాలేదు.. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును ప్రారంభించారు.

కాగా, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో పది మంది అభ్యర్థులు ఉన్నారు. కోనూరు రాధాకృష్ణ, పాకలపాటి రఘువర్మ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, కోరెడ్ల విజయ గౌరీ, నూకల సూర్యప్రకాశ్, రాయల సత్యనారాయణ, గాదె శ్రీనివాసులు నాయుడు, పోతల దుర్గారావు, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు లు పోటీ పడుతున్నారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లోని 3 ఎమ్మెల్సీ స్థానాలకూ ఉదయం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరు సమీపంలోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా 35 మంది, కృష్ణా-గుంటూరు స్థానానికి 25 మంది, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానానికి పదిమంది పోటీలో ఉన్నారు. ఇక, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి పట్టభద్రుల నియోజకవర్గాల్లో 63.28 శాతం, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 65.58 శాతం, శ్రీకాకుళం ?విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 91.82 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇక గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలోనూ ఎన్నికల రసవత్తరంగా జరిగింది. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలో మొత్తం 35 మంది బరిలో ఉన్నారు. వీరిలో టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు జీవీ సుందర్ పోటీపడ్డారు. ప్రస్తుతం ఇక్కడ ఓట్ల లెక్కింపు కొనసాగుతున్ది,

కొనసాగుతున్న ఓట్లు లెక్కింపు.. భారీగా చెల్లని ఓట్లు

అమరావతి, మార్చి 3: ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఇవాళ ఉదయం 8గంటల నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వేదికగా జరుగుతుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షణలో ఈనెల 27న జరిగిన పోలింగ్ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా చేపడుతున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో పది మంది అభ్యర్థులున్నారు. కోనూరు రాధాకృష్ణ, పాకలపాటి రఘువర్మ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, కోరెడ్ల విజయ గౌరీ, నూకల సూర్యప్రకాశ్, రాయల సత్యనారాయణ, గాదె శ్రీనివాసులు నాయుడు, పోతల దుర్గారావు, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావులు ఉన్నారు.

అయితే ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో 22,493 మంది ఓటర్లు ఉండగా 92.40 శాతం ఓటింగ్ జరిగింది.

ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం.నాయక్ పర్యవేక్షణలో ఈ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరిగింది. విశాఖపట్నం జిల్లాలోని 13పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,529 ఓటర్లు ఉండగా, సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. అంటే 87.34 శాతం ఓటింగ్ జరిగింది. ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల్లో 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటేశారు. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 92.40శాతం పోలింగ్ నమోదైంది.

అత్యధికంగా 5,529 ఓటర్లు కలిగిన విశాఖపట్నం జిల్లాలో 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 87.34 శాతం ఓటింగ్ నమోదైంది.

విజయనగరం జిల్లాలో 5,223మంది ఓటర్లు ఉండగా 4,912 మంది ఓటేశారు. 94.05శాతం పోలింగ్ నమోదైంది. పార్వతీపురం జిల్లాలో 93.74శాతం పోలింగ్ నమోదవ్వగా 2,333 ఓటర్లకు గాను 2,187మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకావల్లి జిల్లాలో మొత్తం 2,885ఓట్లు ఉండగా 2,776 పోలయ్యాయి. 96.22 శాతం పోలింగ్ జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,488 మందికి గాను 1,310 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. 88.04శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో 5,035 మంది ఓటర్లు ఉండగా 4,769 మంది ఓటేయ్యగా 94.72 శాతం పోలింగ్ నమోదైంది.

ఇవాళ ఉదయం నుండి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిఘా నీడలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లు చేస్తూ నిర్వహిస్తున్నారు. కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, నగర్ పోలీస్ కమిషనర్ బాగ్చి ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుంది.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక కౌంటింగ్.

19813 ఓట్లు గాను (పి అర్ టి యూ) గాదె శ్రీనివాసులు నాయుడుకు 6927 ఓట్లు, (ఏపీటీఎఫ్, కూటమి మద్దతు ఇచ్చిన అభ్యర్థి)

పాకలపాటి రఘు వర్మ 6596 ఓట్లు, (యూటిఎఫ్) కే.విజయ గౌరీకి 5684 ఓట్లు వచ్చాయి. ప్రధాన అభ్యర్థులు పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులు మధ్య 331 ఓట్ల వ్యత్యాసం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపునకు యంత్రాంగం సిద్ధమవుతోంది.

ఎన్ఎక్స్‌టీ కాన్క్లేవ్‌లో ప్రముఖులతో ప్రధానమంత్రి భేటీ

న్యూఢిల్లీ, మార్చి 3:న్యూదిల్లీలోని భారత్ మండపం వేదికగా నేడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాన్క్లేవ్‌లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వివిధ ప్రముఖులతో భేటీ అయ్యారు. ఇందులో కార్లోస్ మాంటెస్, ప్రొఫెసర్ జొనాథన్ ఫ్లెమింగ్, డాక్టర్ ఆన్ లీబర్ట్, ప్రొఫెసర్ వెసెలిన్ పోపోస్కీ, డాక్టర్ బ్రియాన్ గ్రీన్, అలెక్ రాస్, ఓలెగ్ ఆర్టెమియేవ్, మైక్ మాసిమినో తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.

"ఈరోజు ఎన్ఎక్స్‌టీ కాన్క్లేవ్‌లో కార్లోస్ మోంటెస్‌తో సంభాషించాను. సామాజిక ఆవిష్కరణలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కృషి గొప్పది. డిజిటల్ టెక్నాలజీ, ఫిన్‌టెక్, ఇతర రంగాల్లో భారత్ సాధించిన పురోగతిని ఆయన ప్రశంసించారు."

"ఎంఐటీ స్లోవన్ మేనేజ్‌మెంట్ స్కూల్ కు చెందిన ప్రొఫెసర్ జోనాథన్ ఫ్లెమింగ్‌ను కలిశాను. ఆయన జీవ శాస్త్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో చేసిన కృషి ఆదర్శప్రాయమైనది. ఈ రంగంలో రానున్న ప్రతిభావంతులకు, ఆవిష్కరణలకు మార్గనిర్దేశం చేయాలనుకుంటున్న ఆయన అభిరుచి కూడా అంతే స్ఫూర్తిదాయకం"

"డాక్టర్ ఆన్ లీబర్ట్‌ను కలవడం ఆనందంగా ఉంది. పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో ఆమె కృషి ప్రశంసనీయం. రానున్న కాలంలో ఎంతో మందికి మెరుగైన జీవనాన్ని అందించనున్నారు."

"ప్రొఫెసర్ వెస్సెలిన్ పోపోస్కీని కలవడం చాలా ఆనందదాయకం. రోజు రోజుకీ వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో అంతర్జాతీయ సంబంధాలు, భౌగోళిక రాజకీయాలపై ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైనది."

"భౌతిక, గణిత శాస్త్రాల పట్ల ప్రబలమైన ఆసక్తిని కలిగిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ బ్రియాన్ గ్రీన్‌ను కలవడం సంతోషంగా ఉంది. ఆయన రచనలకు విస్తృత ప్రశంసలు లభించాయి. ఇవి రాబోయే కాలంలో విద్యాపరమైన చర్చకు అవకాశం కల్పిస్తాయి. ఏఎణతీవవనివ"

"ఈ రోజు అలెక్ రాస్‌ను కలవడం ఆనందంగా ఉంది. ఆవిష్కరణ, అభ్యాసానికి సంబంధించిన అంశాలకు పెద్దపీట వేస్తూ, గొప్ప ఆలోచనాపరుడిగా, రచయితగా ఆయన తనదైన ముద్ర వేశారు."

"రష్యాకు చెందిన ప్రముఖ వ్యోమగామి శ్రీ ఒలెగ్ ఆర్టెమియేవ్‌ను కలవడం సంతోషంగా ఉంది. అత్యంత మార్గదర్శకమైన పలు సాహసయాత్రలు చేయడంలో ఆయన ముందున్నారు. ఆయన సాధించిన విజయాలు ఎంతో మంది యువతను సైన్స్, అంతరిక్ష ప్రపంచంలో దూసుకెళ్లేలా ప్రేరేపించాయి. ఏమ్రీవణఓఖ"

"ప్రఖ్యాత వ్యోమగామి మైక్ మాసిమినోను కలవడం ఆనందంగా ఉంది. అంతరిక్షం పట్ల ఆయనకున్న మక్కువ, దాన్ని యువతలో ప్రాచుర్యంలోకి తీసుకురావడం అందరికీ తెలిసిందే. అభ్యసన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం.

బడ్జెట్ అనంతరం నిర్వహిస్తున్న ఈ వెబినార్‌లో మీరంతా పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది

న్యూఢిల్లీ, మార్చి 3:బడ్జెట్ అనంతరం నిర్వహిస్తున్న ఈ వెబినార్‌లో మీరంతా పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగమైన మీ అందరికీ నా ధన్యవాదాలు. మా ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన అనంతరం ప్రవేశపెట్టిన మొదటి పూర్తి స్థాయి బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ మా విధానాల కొనసాగింపును మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన భారత్ దార్శనికతలో ముందడుగును కూడా చూపింది. బడ్జెట్‌కు ముందు మీరంతా అందించిన సలహాలు, సూచనలు ఈ బడ్జెట్ రూపకల్పనలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. సమర్థంగా ఈ బడ్జెట్‌ను అమలు చేయడం, అత్యుత్తమైన, వేగవంతమైన ఫలితాలను రాబట్టడం, అన్ని నిర్ణయాలు, విధానాలను సమర్థంగా రూపొందించడంలో మీ బాధ్యత ఇప్పుడు మరింత పెరిగింది.

అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో భారత్ సంకల్పం సుస్పష్టంగా ఉంది. రైతులు సంపన్నులై, సాధికారత సాధించిన భారత్ కోసం మనమంతా రైతులందరినీ సమానంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఈ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగానికి అగ్రతాంబూలం ఇచ్చి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామాల శ్రేయస్సు అనే రెండు మహోన్నత లక్ష్యాల సాధనకు మనమంతా ముందుకుసాగుతున్నాం.

ఆరేళ్ల క్రితం ప్రారంభమైన ప్రధానమంత్రి కిసాన్ నిధి యోజన ద్వారా దాదాపుగా 11 కోట్ల మంది రైతులు ఇప్పటివరకు సుమారుగా 4 లక్షల కోట్ల రూపాయలు అందుకున్నారు. ప్రతియేటా రైతులకు అందిస్తున్న6 వేల రూపాయల ఆర్థిక సాయంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోంది. ఈ పథకం ప్రయోజనాలు దేశంలోని రైతులందరికీ చేరేలా రూపొందించిన రైతు కేంద్రిత డిజిటల్ మౌలిక సదుపాయాలు గల నో-కట్ కంపెనీతో మధ్యవర్తుల ప్రమేయం, దోపిడీకి అవకాశమే లేకుండా నివారించాం. మీవంటి నిపుణులు, దార్శనికుల సహకారంతో ఈ పథకం విజయవంతమై, మెరుగైన ఫలితాలను ఇస్తుందనడానికి ఇది నిదర్శనం. మీ సహకారంతో ఏ పథకాన్నైనా పూర్తి బలం, పారదర్శకతతో అమలు చేయగలం, ఇందుకు సహకరిస్తున్న మీ అందరికీ నా అభినందనలు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన పథకాల అమలు కోసం మనమంతా ఐక్యంగా, మరింత వేగంగా కృషి చేయాల్సి ఉంది. ఇలాగే ప్రతి రంగంలో మీ విలువైన సహకారం ఉంటుందని ఆశిస్తున్నాను.

నేడు భారత వ్యవసాయ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంది. 10-11 ఏళ్ల క్రితం దాదాపు 265 మిలియన్ టన్నులుగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు ప్రస్తుతం 330 మిలియన్ టన్నులకు పెరిగాయి. అదేవిధంగా, ఉద్యానవన పంటల ఉత్పత్తులు సైతం 350 మిలియన్ టన్నులకు పెరిగాయి. విత్తనం నుంచి మార్కెట్ వరకు రైతులకు అండగా ఉండేలా రూపొందించిన ప్రభుత్వ పథకాల ఫలితంగానే ఈ వృద్ధి సాధ్యమైంది. వ్యవసాయ సంస్కరణలు, రైతుల సాధికారత, బలమైన వాల్యూ చెయిన్ దీనిని సుసాధ్యం చేశాయి. ఇప్పుడు మనం దేశంలోని వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకుని మరింత పెద్ద లక్ష్యాలను చేరుకోవాలి. బడ్జెట్‌లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజనను ప్రకటించిన కారణం ఇదే, ఇది నా దృష్టిలో చాలా ముఖ్యమైన పథకం. దీని ద్వారా దేశంలో అత్యల్ప వ్యవసాయ ఉత్పాదకత కలిగిన 100 జిల్లాల్లో దిగుబడులను పెంచడానికి కృషి జరుగుతోంది. అభివృద్ధికి సంబంధించిన అనేక పారామితులపై ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమం సాధించిన ఫలితాలను మీరంతా చూశారు. ఈ జిల్లాలు సహకారం, పాలన, ఆరోగ్యకరమైన పోటీ, సమ్మిళితత్వ ప్రయోజనాలను పొందుతున్నాయి. ఈ ఫలితాలను మీరంతా అధ్యయనం చేసి, ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజనను ఈ 100 జిల్లాల్లో చాలా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నేను కోరుకుంటున్నాను. రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది.

గత కొన్నేళ్లలో, మా ప్రయత్నాల కారణంగా దేశంలో పప్పుదినుసుల ఉత్పత్తి పెరిగింది, ఇందుకు నేను రైతులను కూడా అభినందిస్తున్నాను. అయితే ఇంకా మనం దేశీయ వినియోగంలో 20 శాతం విదేశాలపై, దిగుమతులపై ఆధారపడి ఉన్నాం. అంటే మనం పప్పుదినుసుల ఉత్పత్తిని మరింత పెంచాలి. శనగలు, పెసర్ల సాగులో స్వయం సమృద్ధిని సాధించాం. కానీ కంది, మినుములు, మసూర్ ఉత్పత్తిని పెంచడానికి మనం మరింత వేగంగా పని చేయాలి. ఇందుకోసం మెరుగైన విత్తనాల సరఫరా, హైబ్రిడ్ రకాలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉంది. మీరంతా వాతావరణ మార్పులు, మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు వంటి సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలి.

గత దశాబ్దంలో, బ్రీడింగ్‌లో ఆధునిక సాధనాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఐసీఏఆర్ ఉపయోగించింది. దీని కారణంగా 2014 - 2024 మధ్య కాలంలో తృణధాన్యాలు, నూనెగింజలు, పప్పుదినుసులు, పశుగ్రాసం, చెరకు వంటి వివిధ పంటల్లో 2900లకు పైగా నూతన వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. మన రైతులకు వీటిని సరసమైన ధరలకు అందించడంతో పాటు, దిగుబడిపై వాతావరణ మార్పుల ప్రభావం లేకుండా చర్యలు చేపట్టాలి. అధిక దిగుబడినిచ్చే విత్తనాల కోసం జాతీయ మిషన్‌ను ఈ బడ్జెట్‌లో ప్రకటించాం. ఈ విత్తనాలను చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో ఉంచి, రైతులు వీటిని విరివిగా ఉపయోగించేలా కృషి చేయాలని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రైవేట్ రంగ వ్యక్తులకు ప్రత్యేకించి నేను తెలియజేస్తున్నాను.

ఈ రోజు ప్రజల్లో పోషకాహారం గురించి అవగాహన పెరిగిన నేపథ్యంలో, ఉద్యానవన, పాడి, మత్స్యరంగ ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్ కారణంగా ఈ రంగాల్లో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. పండ్లు, కూరగాయల ఉత్పత్తిని పెంచడానికి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటును కూడా బడ్జెట్‌లో ప్రకటించాం. విభిన్న పోషకాహారాలను వ్యాప్తి చేసే కొత్త మార్గాలను అన్వేషించాలని మీ అందరినీ నేను కోరుతున్నాను. ఇటువంటి పోషకాహారాలు దేశమంతటికీ అలాగే ప్రపంచ మార్కెట్‌కూ చేరాలి.

మత్స్య రంగ విలువను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పన, ఆధునీకరణ కోసం 2019లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనను ప్రారంభించడంతో ఉత్పత్తి, ఉత్పాదకత, పోస్ట్-హార్వెస్టింగ్ నిర్వహణ మెరుగైంది. గత కొన్నేళ్లలో ప్రవేశపెట్టిన అనేక పథకాల ద్వారా ఈ రంగంలో పెట్టుబడులు కూడా పెరిగిన క్రమంలో వాటి ఫలితాలను నేడు మనం చూస్తున్నాం. నేడు చేపల ఉత్పత్తి, ఎగుమతులు కూడా రెట్టింపయ్యాయి. ఇండియన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్, ఓపెన్ సీ ద్వారా మత్స్య సంపదను ప్రోత్సహించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నాం. ఈ రంగంలో వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే ఆలోచనల రూపకల్పనకు వీలైనంత త్వరగా మీరు పని ప్రారంభించాలని నేను కోరుకుంటున్నాను. దీంతో పాటు మన సంప్రదాయిక మత్స్యకారుల ప్రయోజనాలను సైతం మనం పరిరక్షించుకోవాల్సి ఉంది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ ద్వారా కోట్లాది మంది పేదలకు ఇళ్ళను అందించాం, స్వామిత్వ యోజన ద్వారా ఆస్తి యజమానులకు 'రికార్డ్ ఆఫ్ రైట్స్ (హక్కు పత్రాలు)' అందించాం. స్వయం సహాయక బృందాల ఆర్థిక సాయాన్ని పెంచి వారి సంపద పెరిగేలా చర్యలు తీసుకున్నాం. చిన్న రైతులు, వ్యాపారులు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా ప్రయోజనం పొందారు. 3 కోట్ల మంది లక్పతీ దీదీలను తయారుచేసే లక్ష్యంతో ముందుకుసాగుతున్న క్రమంలో ఇప్పటికే 1.25 కోట్లకు పైగా సోదరీమణులు లక్షాధికారులయ్యారు. ఈ బడ్జెట్‌లో గ్రామీణ శ్రేయస్సు, అభివృద్ధి కార్యక్రమాల ప్రకటనతో అలాగే నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక రంగాల్లో పెట్టుబడులతో అనేక కొత్త ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుత పథకాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో మీ సూచనలు, సహకారంతో కచ్చితంగా సానుకూల ఫలితాలను సాధ్యమవుతాయి. మనం ఐక్యంగా కృషి చేసినప్పుడు మాత్రమే గ్రామాలు, గ్రామీణ కుటుంబాలు సాధికారత పొందుతాయి. బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలను సాధ్యమైనంత తక్కువ సమయంలో, ఉత్తమ పద్ధతిలో అమలు చేయడంలో ఈ వెబినార్ అత్యంత సహాయకరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. ఇప్పుడు మనం కార్యాచరణపైనే పూర్తిగా దృష్టి సారించి. దానిలో గల ఇబ్బందులు, లోపాలు, అవసరమైన మార్పులను గుర్తించగలిగితే ఈ వెబ్‌నార్ ఫలవంతమవుతుంది. అలాకాకుండా మరో ఏడాది తర్వాతి బడ్జెట్ గురించి చర్చించడం వల్ల ఎలాంటి ప్రయోజనం మనకు లభించదు. అందుకే ప్రస్తుత బడ్జెట్ లక్ష్యాలను ఒక సంవత్సరంలో సాధించడం కోసం ప్రభుత్వం మాత్రమే కాకుండా ఈ రంగానికి సంబంధించిన వారంతా ఒకే దిశలో, ఒకే అభిప్రాయంతో, ఒకే లక్ష్యంతో, ఒకే అంచనాతో ముందుకు సాగాలని నేను మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. మీ అందరికీ చాలా ధన్యవాదాలు.

పామాపురంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వనపర్తి మార్చి 3 (ఎక్స్ ప

రెండున్నర సంవత్సరాల్లో మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తాం - కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, మార్చి 3:వరంగల్ (మామునూరు) ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ శుభవార్తను తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉందని, భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ రావాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని, తన హయాంలో ఇది జరగడం సంతోషంగా ఉందని అన్నారు. కవాడిగూడలోని కేంద్ర ప్రభుత్వ సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తో పాటు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వరంగల్ ఎయిర్‌పోర్టు గతంలో ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేది అని, 1981 వరకూ అక్కడ ఏదో ఒక కార్యకలాపం జరుగుతూ ఉండేది అని ఆయన అన్నారు. చిన్న చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో విమానాశ్రయం విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు 2800 మీటర్ల రన్వే అవసరం. 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపాం. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతం అవుతాయి. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఎన్వోసీ తీసుకొని క్లియరెన్స్ ఇచ్చాం. భద్రాద్రి విమానాశ్రయం విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించారు. గతంలో సూచించిన స్థలం అనువుగా లేదని, మరో స్థలం ప్రతిపాదించారు. భద్రాద్రి విషయంలో కొత్త స్థలంపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

విమానాశ్రయం ఏర్పాటు వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయి. వరంగల్ లో టెక్స్టైల్స్ కి, విద్యా రంగం కి అపారమైన అవకాశాలు ఉన్నాయి. విమానశ్రేయ ఏర్పాటుతో ఆ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవ్వనుందని మంత్రి అన్నారు.

వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్ స్కీమ్ తో అనుసంధానం చేస్తూ.. కమర్షియల్ ఆపరేషన్స్ కు సంబంధించి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగానే.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ శివారులోని మామునూరు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల వరంగల్ లో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు తెలంగాణ ప్రజలకు ఉన్న చిరకాల కోరిక అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యానికి ముందు దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా వరంగల్ (మామునూరు) ఎయిర్ పోర్టుకు గుర్తింపు ఉంది. అంతటి పురాతనమైన ఈ విమానాశ్రయానికి పునర్వైభవం కల్పించడం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. వరంగల్లుకు కాకతీయుల నాటి వైభవాన్ని కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. ఇందుకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి, విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు గారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

తెలంగాణలోని వరంగల్, భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో విమాన సదుపాయాలను కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది. పర్యాటకం, వాణిజ్యం కోసం వరంగల్‌తో అనుసంధానత కోసం వివిధ ఎయిర్‌లైన్స్ తోనూ చర్చలు ప్రారంభిస్తాం. ఈ మామునూరు విమానాశ్రయం పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా.. వరంగల్ చుట్టుపక్కల ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడనున్నాయని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు.

అవినీతి రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

– పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం

ఖమ్మం, మార్చి 3 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని రెవెన్యూ శాఖలో అవినీతి, అక్రమాల బాగోతం గురించి గత నెలరోజుల నుండి వరుస కథనాలు ప్రచురిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుండా, సస్పెండ్ చేయకుండా వేడుక చూస్తున్నారని సింగరేణి రెవెన్యూ కార్యాలయంలోనే విధులు నిర్వహించడం వెనక ప్రజాప్రతినిధుల అండదండలు బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన అంటూ ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా పట్టాలు, పాస్ పుస్తకాలు జారీ చేస్తున్న అవినీతి అధికారులను సస్పెండ్ చేయకుండా అడ్డుపడుతున్న రాజకీయనాయకులు ఎవరో కూడా తెలాలి, ఇలాంటి ఘటనలు పునరావు తం కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరగకుండా నాన్ ట్రైబ్స్ కు పట్టాలు వరుసగా జారీ చేస్తున్న వారిని క్షమించరాదు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ పూలే అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. యువజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు కూడా సిద్ధమవుతామని రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యనారాయణ, రాములు, నెహ్రూ, వెంకట్, రాము, దళిత సంఘం నాయకులు, గిరిజన సంఘం నాయకులు తెలిపారు.

ప్రజావాణిలో బోధన్ రూరల్ సీఐపై ఫిర్యాదు..

నిజామాబాద్, మార్చి 3: మహిళపై దాడి చేసిన బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుపై చర్యలు తీసుకోవాలని రెంజల్ మండలం జూపల్లి గ్రామానికి చెందిన భోగి భాగ్య ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 13న లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో తన పర్సుపోవడంతో పోలీస్ అవుట్ పోస్టులో పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపింది. అక్కడే ఉన్న సీఐ విజయ్ బాబు తన మాట వినిపించుకోకుండా లాఠీతో బాదాడని ఆరోపించారు. న్యాయం చేయాలని ఏడపల్లి పోలీస్ స్టేషన్ లో, బోధన్ ఏసీపీ, ఇన్చార్జి సీపీకి విన్నవించినా న్యాయం జరగలేదని ఆమె వాపోయారు. ఇప్పటికైనా ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్ తో తన గోడును వెళ్లగక్కారు. సీఐపై కలెక్టర్ కి ఓ మహిళ ఫిర్యాదు చేయడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసి కొరివితో తలగోకుకున్నారు

–కాంగ్రెస్ పార్టీ కనుమరుగయే సమయం దగ్గరలోనే ఉంది

–రాబోయేది బిసిల రాజ్యమే..

–బీసీ ఉద్యమ నేత భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్

హైదరాబాద్ మార్చి3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక బిసి ఉద్యమాల పులిబిడ్డ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీలో ఉండే బీసీల అందరిని సస్పెండ్ చేసినట్లేనని బీసీ ఉద్యమ నేత భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారంబషీర్ భాగ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీసీ ల హక్కుల గురించి మాట్లాడితే తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం కొరివితో తలగోకుకొనడమే నన్నారు. దీనిని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చిన్నచూపు చూస్తు అవమానపరుస్తున్నారని గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డివెంకటరెడ్డి. రాజగోపాల్ రెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి. రేవంత్ రెడ్డి పైన తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టలేదు అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తీన్మార్ మల్లన్న బిసి హక్కుల గురించి మాట్లాడితే ను పార్టీ నుండి సస్పెండ్ చేసి అవమానపరిచారని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బిసి ల పక్షాన తీన్మార్ మల్లన్న చేసిన కృషి ఎంతో వేలకట్టలేనిదని అన్నారు. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం ద్వారా మల్లన్నకు ఎటువంటి నష్టం లేదని బిసి ల రాజ్యాధి కారానికి మార్గం సుగుణమైందని అన్నారు. అధికారంలోకి రావడానికి ఆయన గొంతుకను వాడుకొని ఇవాళ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీకి బిసి ల పట్ల కున్న చిత్తశుద్ధి విశ్వసనీయత తేటతెల్లమైందన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాలను దిక్కరించి తెలంగాణలో రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న గత కేసీఆర్ ప్రభుత్వా అవినీతిని అన్యాయాన్ని ఎత్తి చూపి ఎదిరించి ప్రజలకు వివరించి చెప్పి బిఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించాడని రాబోయేది బిసిల రాజ్యమని అదే పరిస్థితి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి కూడా వర్తిస్తుందని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ హెచ్చరించారు.

హనుమకొండలో ఘనంగా భగవాన్ రామకృష్ణ 190 వ జయంతి వేడుకలు

–ధ్యాన మందిర నిర్మాణానికి యాభై వేల చెక్కును అందజేసిన అరుసం రేవతి

– అభినందనలు తెలియజేసిన సేవా సమితి అధ్యక్షులు కటంగూరు ఎస్ ఎన్ రెడ్డి

హనుమకొండ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భగవాన్ శ్రీ రామకృష్ణుల 190 వ జన్మదినోత్సవ వేడుకలు శ్రీరామకృష్ణ సేవాసమితి హనుమకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుదేవుల జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం అసంత ఆశ నిలయంలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులకు మరియు కాజీపేట రైల్వే స్టేషన్ లో నిరుపేదలకు ఉచితంగా డ్రై ఫ్రూట్స్ పండ్లు చెద్దర్లు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం స్థానిక ఐ ఒ జె రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరంలో భక్త సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు శ్రీ కట్టంగూరి సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణుల జీవితం భావితరాలకు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. కె.ఎల్.ఎన్.రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరం వరంగల్, హనుమకొండ కాజీపేట పట్టణాలకు ఒక నాలెడ్జ్ సెంటర్ గా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిప్యూటీ ఇంజనీర్ శ్రీ మధుసూదన్ రెడ్డి శ్రీ రామకృష్ణుల జీవిత చరిత్రను సవివరంగా వివరించి సత్యానికి వారు ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేశారు. భగవాన్ శ్రీ రామకృష్ణుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గాంధీ మహాత్ముడు హరిజనోద్యమాన్ని చేపట్టారని తెలియజేశారు. ఆధ్యాత్మికత సిద్ధాంతాలలో, రాద్ధాంతాలలో ఉండదని అది ఆచరణాత్మకంగా ఉండాలని ఒక మనిషిని ఉన్నతమైన మనీషిగా తీర్చిదిద్దేదే మతం అని, మతానికి ఒక ఆచరణాత్మక విలువను చేకూర్చారని తెలియజేశారు. ప్రముఖ చార్టెడ్ అకౌంట్ శ్రీ చంచల్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో, చరాచర జీవజాతిలో దైవాన్ని చూడాలనే శ్రీ రామకృష్ణుల ఆశయాలను పాటిస్తే ఈ ప్రపంచంలో ఎటువంటి కలహాలకు తావుండదని తెలియజేశారు. ప్రముఖ యోగా గురువు రిటైర్డ్ లెక్చరర్ శ్రీ వేదం సత్యనీ గారు మాట్లాడుతూ పంచేంద్రియాలను అదుపులో ఉంచుకొని సాధన చేస్తే ఈ కలియుగంలో కూడా భగవంతుని దర్శించడం ఆచరణ సాధ్యమని భగవాన్ శ్రీ రామకృష్ణుల జీవితమే మనకు దిక్సూచి అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ సౌమిత్రి లక్ష్మణాచార్య గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణులు జగద్గురు అని తన సాధనా సంపత్తిని మొత్తాన్ని తన ప్రియ శిష్యుడైన స్వామి వివేకానందకు ధారపోసి ఈ ప్రపంచానికి ముఖ్యంగా భారతదేశానికి నూతన జవసత్వాలను చేకూర్చారని తెలియజేశారు. నరేంద్రనగర్ తొమ్మిదవ తరగతి విద్యార్థి చిరంజీవి రాణా హర్షిత్ భగవాన్ శ్రీ రామకృష్ణుల అవతారంలో ఏకపాత్రాభినయాన్ని చక్కగా పోషించారు. సేవా సమితి భక్తులు నరేంద్ర దంపతుల కుమార్తె హాసిని సాంప్రదాయక నృత్యం ప్రదర్శన ఆహ్వానితులను ఎంతగానో అలరించింది. ఇప్పటికే సేవా సమితి ధర్మకర్త అయిన ఎన్నారై అరుసం రవీంద్రనాథ్ చెల్లెలు రేవతి సేవా మందిర్ నిర్మాణం కొరకు యాభై రూపాయల చెక్కును అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు. అతిథులకు మూర్తి త్రయం జ్ఞాపికలు బహుకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి కేవీ రావు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస స్వామి, వరంగల్ వివేకానంద యువ చైతన్య మండలి వ్యవస్థాపకులు విష్ణు, సభ్యులు స్వరూప, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, పార్వతి, వీణ, శైలజ, స్థానిక కాలనీ వాసి రిటైర్డ్ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చివరగా భక్తులందరికీ ప్రసాద వితరణతో భక్త సమ్మేళనం జయప్రదమైంది.

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళాదినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): మహిళా దినోత్సవం 2025వేడుకలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జి.ఉషశ్రీ కార్యదర్శి పి.సుధా రాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ కే.శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి.విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు, హేజరయ్యారు. మార్చి 8వ తారీకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు కార్యవర్గ సభ్యులు వై.మంజుల సంయుక్త కార్యదర్శి, కె.విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి.శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్ట్రిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎంఅండ్ హెచ్ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మ శ్రీ డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్, జి.జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్.మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి.పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్.విజయ లక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్.కనకదుర్గ, బి.నాగేంద్ర కుమారి, ప్రమీల, డి.సుజాత, లావణ్య, వాణి శ్రీ, వాసవి రాణి, ఉదయ శ్రీ, చంద్రకళ, నాగవాణి, జోష్ణ, వీర భద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ, మాధురి, కృష్ణ కుమారి, మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

ప్రముఖ గజల్ కవి శ్రీ కారుప్రోలు మాధవరావు విరచిత "మందాకిని" మాధవ గజల్ మాలిక కావ్యం, "మందాకిని"ఆడియోఆల్బమ్ ల..

ఆవిష్కరణోత్సవం

తేది: 08-03-2025 శనివారం
(ఉ.గం.10.00 నుండి గం. 13.00 వరకు)
వేదిక:
తెలంగాణ సారస్వత పరిషత్ హాల్, హైదరాబాద్
(కోఠీనుండి బొగ్గులకుంట ఆబిడ్స్‌కు వెళ్ళేదారిలో)

సభాధ్యక్షులు: శ్రీ నేరెళ్ళ మాల్యాద్రి
అడ్వకేట్ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.

ముఖ్య అతిథి ఆవిష్కర్త: శ్రీ వై.యస్.ఆర్.శర్మ
సంపాదకులు ఆంధ్రప్రభ దినపత్రిక

విశిష్ట అతిథి: శ్రీ అయాచితం శ్రీధర్
తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ అధ్యక్షులు.

–:గౌరవ అతిథులు:–

డాక్టర్ విజయలక్ష్మీ పండిట్
ప్రముఖ కవయిత్రి, విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ ఛైర్మన్.

శ్రీ అబ్దుల్ రజా హుస్సేన్
ప్రముఖ జర్నలిస్టు రచయిత.

శ్రీ సామల రాజపర్దన్
కవి పండితులు.

శ్రీ ముకుంద సుబ్రహ్మణ్యశర్మ
ప్రముఖ గజల్ కవి

శ్రీ ఇరువింటి వెంకటేశ్వర శర్మ
ప్రముఖ కవి. గజల్ సాహిత్య వేదిక అధ్యక్షులు.

శ్రీ తంగిరాల చక్రవర్తి
సుప్రసిద్ధ జర్నలిస్ట్.కవి. రచయిత.

కీ.శే. శ్రీమతి అండాళ్ళు గారికి..
"ఆరాధ్య" గజల్ గాన నీరాజనం
గాయకులు: శ్రీ దసీవిహారి
ఔత్సాహిక గాయనీగాయకులచే గజల్ గానం

గత పదేళ్లలో, పులులు, చిరుతలు, ఖడ్గమృగాల జనాభా కూడా పెరిగింది..

న్యూఢిల్లీ, మార్చి 3:గత పది సంవత్సరాల్లో పులులు, చిరుతలు, ఖడ్గమృగాల జనాభా పెరిగిందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని ఈ రోజు మాట్లాడుతూ, వన్యప్రాణులను సంరక్షించడానికి మనం ఎంత ప్రాధాన్యాన్నిస్తున్నామో, పర్యావరణానికి తక్కువ నష్టం కలిగిస్తూ ఎక్కువ కాలం కొనసాగగలిగే నివాసస్థానాలను వాటికి కల్పించడానికి ఎంతగా కృషిచేస్తున్నామో ఈ పరిణామం తెలియజేస్తోందన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, అందులో:

"గత పదేళ్లలో పులులు, చిరుతలు, ఖడ్గమృగాల జనాభా సైతం పెరిగింది. ఇది వన్యప్రాణులను సంరక్షించడానికి మనం ఎంత ప్రాధాన్యాన్నిస్తున్నామో, అలాగే పర్యావరణానికి తక్కువ నష్టం కలిగే విధంగా వాటికి ఎక్కువ కాలం కొనసాగగలిగే నివాసస్థానాలను కల్పించడానికి ఎంతగా కృషిచేస్తున్నామో ఈ పరిణామం సూచిస్తోంది.

మామ్నూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షనీయం

– ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి వాసుదేవరావు

హైదరాబాద్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మామ్నూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఓరుగల్లు ప్రజల ఆకాంక్ష కోరిక నేటికి నెరవేరడం పట్ల ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి వాసుదేవరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు అంబర్పేట లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇందుకు ఎంతో శ్రమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి .,రాష్ట్ర దేవాదాయ ఆటవి శాఖ మంత్రి కొండా సురేఖ లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వరంగల్ కు సెంట్రల్ జైల్ తొందరగా పునర్ నిర్మించాలన్నది వరంగల్ ప్రజల ఆకాంక్ష అని, అలాగే మెట్రో రైల్ ప్రతిపాదన ఉంది కాబట్టి దాన్ని కూడా తొందరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మా ఓరుగల్లు ఆడపడుచు కొండా సురేఖ లకు ఓరుగల్లు ప్రజల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్ లో నేషనల్ ప్రెసిడెంట్ కెవి శ్రీధర్ మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎం వాసుదేవరావు మరియు హైదరాబాద్ సిటీ ప్రధాన కార్యదర్శి కొయ్యడ శ్రీనివాస్ మరియు తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని ,నేషనల్ సెక్రెటరీ సుధాకర్ పాల్గొన్నారు

అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబం

–ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

హైదరాబాద్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. సోమవారం గాంధీ భవన లో మీ డియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ పెంపకం సరిగా లేదు కేటీఆర్ కి హరీష్ రావుతో ప్రమాదం పొంచి ఉందన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోంమేం తిట్టడం మొదలుపెడితే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేరు పథకాలను ప్రారంభిస్తే కేటీఆర్, హరీష్ రావు చూసి ఓర్చుకోలేకపోతున్నారన్నారు. కేటీఆర్ ట్విట్టర్ వదిలి గ్రామాల్లోకి రావాలని, మతిలేని మంత్రులు గత ప్రభుత్వంలో పని చేశాడన్నారు. కాంగ్రెస్ అంటే కమిట్మెంట్, కమిట్మెంట్ అంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ లాంటి వైరస్ ను రేవంత్ కూకటివేళ్లతో పెకిలించడమీ కాకుండా బీఆర్ఎస్ పార్టీని రేవంత్ పాతాళానికి తొక్కేసారన్నారు.

కాంగ్రెస్ వాళ్ళం కట్టర్ హిందువులం బీజేపీ వాళ్లు ఎన్నికల హిందువులు మాకు మా కుటుంబం హిందుత్వాన్ని నేర్పింది రాజాసింగ్ మాకు హిందుత్వాన్ని నేర్పాల్సిన అవసరం లేదు రాజసింగ్ ఎంతో మంది హిందువులను ఇబ్బంది పెట్టారు ఎన్నికల తర్వాత బీజేపీ నాయకులను హిందువులను టిష్యూ పేపర్ లాగా పడేస్తారన్నారు. హిందుత్వాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతారు కొట్లాటలు పెట్టి ఓట్లు తెచ్చుకోవడం బీజేపీకి తెలుసు మేం ప్రతిరోజూ అమ్మవారికి, శ్రీ రాముడికి, శివుడికి పూజా చేసి బయటకి వస్తా మన్నారు.

మదనం గంగాధర్కు ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

-తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ

హైదరాబాద్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);;విఆర్ ఎస్ డీఎస్పీ మదనం గంగాధర్కు ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం బర్కత్ పురా సామాజిక భవన్లో ఏర్పాటుచేసిన ప్రజాసంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేఏసీ మాట్లాడారు. ఇప్పటికే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎస్సీ ఉపకులాలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించారు. అయితే, బెడ బుడగజంగం కులానికి ఇప్పటి వరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. ఈ నిర్లక్ష్యానికి ముగింపు పలుకుతూ, సంచార జాతి అయిన బెడ బుడగజంగం కులానికి చెందిన మదనం గంగాధర్ గారికి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు

మదనం గంగాధర్కు ఎందుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి..

అట్టడుగు సామాజిక స్థితిలోనుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి మదనం గంగాధర్ . అత్యంత వెనుకబడిన సమాజం నుంచి వచ్చి, తన కృషితో డీఎస్పీ (ఆూఖ) స్థాయికి ఎదిగిన వ్యక్తి. బెడ బుడగజంగం (ాఅ) కులానికి చెందిన తొలి పోలీసు అధికారి అన్న ఘనత ఆయనదే.పోలీస్ శాఖలో 26 సంవత్సరాలు నిబద్ధతో విధులు నిర్వర్తిస్తూ, దాదాపు 200 అవార్డులు మరియు రివార్డులు అందుకున్నారు. తన సేవల వల్ల అనేకమంది ప్రజలు లబ్ధి పొందారు.ఉద్యోగాన్ని వదిలి ప్రజా సంక్షేమం కోసం ముందుకొచ్చిన నాయకుడు అధికారి హోదాలోనే కాకుండా, ప్రజా సేవకుడిగా మారాలని నిర్ణయించుకుని, డీఎస్పీ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలరాజు కొండరాజు నందిగంటి కొండలరావు పుష్పావతి నవీన్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు జరగలేదని నిరూపిస్తే రాజీనామా చేస్తా

-మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

హైదరాబాద్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తమ హయాంలో ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు జరగలేదని నిరూపించగలరా?నని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే సిఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా?నని, హరీష్ రావు సవాల్ విసిరారు. ఎస్ఎల్ బిసి విషయంలో రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 10 రోజులైనా గల్లెంతైన వారి ఆచూకీ కనిపెట్టలేక పోయారని మండిపడ్డారు. అసెంబ్లీలో అన్నివిషయాలను ఎండగడతామని హరీష్ రావు ధ్వజమెత్తారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం- మంత్రి గొట్టిపాటి

-40 వేల 336 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశాం

-ఒక్కో వ్యవసాయ కనెక్షన్కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం

-కుసుమ్ పథకం ద్వారా మరిన్ని విద్యుత కనెక్షన్ లు ఇస్తాం

-ట్రాన్స్ ఫార్మ్ దొంగతనం చేయకుండా చర్యలు తీసుకుంటాం

-అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి ప్రకటన

అమరావతి, మార్చి 3: కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్సఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని చెప్పారు.

పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులను మోదీ ప్రభుత్వం ఎంతమాత్రం ఉపేక్షించదు: కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి 3:డబ్బు పై దురాశతో యువతను మత్తు లోకి లాగుతున్న మాదకద్రవ్యాల స్మగ్లర్లను శిక్షించడంలో మోదీ ప్రభుత్వం ఎంత మాత్రం వెనకాడదని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.కఠినమైన, కచ్చితమైన పరిశోధనలతో మాదకద్రవ్యాల బెడదను అరికట్టడం ద్వారా మాదకద్రవ్యాల రహిత భారత్ ను నిర్మించడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని శ్రీ అమిత్ షా 'ఎక్స్' వేదికపై ఒక పోస్ట్ లో పేర్కొన్నారు.

కింది స్థాయి నుంచి పై వరకు, పై నుంచి కింది వరకు పకడ్బందీ వ్యూహంతో దర్యాప్తు ఫలితంగా, దేశవ్యాప్తంగా 12 వేర్వేరు కేసుల్లో 29 మంది మాదకద్రవ్యాల స్మగ్లర్లను కోర్టు దోషులుగా నిర్ధారించిందని హోం మంత్రి తెలిపారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో అవలంబించిన 'బాటమ్ టు టాప్', 'టాప్ టు బాటమ్' విధానానికి ఈ విజయం నిదర్శనం. మాదక ద్రవ్యాల విషయంలో ఎంతమాత్రం ఉదాసీనంగా ఉండరాదనే మోదీ ప్రభుత్వ విధానానికి అనుగుణంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్ సి బి) ఈ గొప్ప విజయాన్ని సాధించింది.

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డులోని పెద్ద అంబర్ పేట టోల్ ప్లాజా వద్ద 681.8 కిలోల గంజాయిని ఎన్సీబీ హైదరాబాద్ జోన్ అధికారులు పట్టుకున్నారు. మహీంద్రా బొలెరో పికప్, హోండా సిటీ, స్విఫ్ట్ డెజైర్ అనే మూడు వాహనాల్లో సీలేరు, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) నుంచి హైదరాబాద్ మీదుగా పుణె, ఉస్మానాబాద్ కు ఈ గంజాయిని తరలిస్తున్నారు. సురేష్ శ్యాంరావ్ పవార్, విశాల్ రమేష్ పవార్, బాలాజీ రాందాస్ వరే, మనోజ్ విలాస్ ధోత్రే, ధ్యానేశ్వర్ లాలాసాహెబ్ దేశ్ముఖ్, రామ్రాజే చతుర్భుజ్ గుంజలే, అక్షయ్ అనంత్ గాంధీ, సచిన్ దగడు సనప్ అనే ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా అభియోగాలు మోపారు. రంగారెడ్డి అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఎనిమిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించి ఎన్డీపీఎస్ చట్టం 1985 కింద పదేళ్ల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించింది.

సంగారెడ్డి జిల్లాలో నైపుణ్యం కలిగిన చిన్న కళాకారులకు మినీ ఇండస్ట్రియల్ పార్క్

– పేద కళాకారులు మరియు నైపుణ్యం కలిగిన యువతకు ఉచిత ప్లాట్లు

– ఆల్ ఇండియా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మైనారిటీస్ కమిటీ ఎస్ జెడ్ సయీద్

హైదరాబాద్ ,మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఆల్ ఇండియా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మైనారిటీస్ కమిటీ (ఎమ్ఆఎఓఅ) చిన్న కళాకారులు మరియు నైపుణ్యం కలిగిన వ్యక్తులకు మద్దతుగా మినీ-ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తోంది. ఇందుకు గాను సంగారెడ్డి జిల్లాలో 240 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ప్లాట్లు ఉచితంగా కేటాయించబడతాయని కమిటీ ఛైర్మన్ శ్రీ ూ. జి. సయీద్ నేడొక ప్రకటనలో తెలిపారు..ఈ ప్రయోజనం కోసం. ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూమి సంగారెడ్డి మరియు జహీరాబాద్ రెండింటి నుండి 25 కి.మీ మరియు సదాశివపేట నుండి 12 కి.మీ దూరంలో ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఒక పారిశ్రామిక షెడ్ లేదా వర్క్స్పేస్ ఏర్పాటు చేయడానికి 60-గజాల ప్లాట్ (540 చదరపు అడుగులు) కేటాయించబడుతుందాని తెలిపారు.ఈ చొరవ ఖుద్ కమావో - ఖుద్ ఖావోగా ప్రసిద్ధి చెందిన స్వయం సహాయక పథకంలో భాగంగా ఉంది, ఇది 2008 నుండి నిరుద్యోగ యువతకు చిన్న పరిశ్రమలను స్థాపించడానికి వనరుల గురించి శిక్షణను అందించడం ద్వారా వారికి మద్దతునిస్తుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం మరియు చిన్న నైపుణ్యం కలిగిన కార్మికులకు పారిశ్రామిక స్థలాలకు అధిక అద్దెలు చెల్లించాల్సిన అవసరం లేకుండా వస్తువులను ఉత్పత్తి చేయడానికి మరియు విక్రయించడానికి అవకాశం కల్పించబడుతుంది.దేశవ్యాప్తంగా అర్హులైన వ్యక్తులకు మొత్తం 14,000 ప్లాట్లు పంపిణీ చేయబడతాయి. ఆసక్తి గల వ్యక్తులు తమ పేరును మరియు వాట్సాప్ నంబర్ను aissimc@gmail.comకు పంపాలని సయీద్ కోరారు. లేదా 98499 32346కు వాట్సప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గౌరవించేందుకు ఈ పార్కుకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి పేరు పెట్టనున్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు సబ్కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. కమిటీ ఆమోదం కోసం త్వరలో సమగ్ర నివేదికను ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సమర్పించనుంది.

బైక్ ను ఢీకొన్న కారు.. నలుగురు మృతి

అమరావతి, మార్చి 3: అంతర్ రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపేట తాలూకా కుప్పనల్లి సమీపంలో ఇటీవల మొదలైన ఎక్స్ ప్రెస్ గ్రీన్ వే లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి సరిహద్దుల్లో ఉన్న కదిరిగాని కుప్పకు చెందిన సీనప్ప కుమారుడు మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి వాళ్ళ నాన్నను బెంగుళూరు ఆసుపత్రిలో ఉండగా చూసుకొని తిరుగు ప్రయాణంలో కారులో వస్తున్నారు. కేజీఎఫ్ బంగారు పేట్ మధ్యన కుప్పనల్లి సమీపంలో ఎదురుగా ద్విచక్ర వాహనం లైట్లు లేకుండా రావడంతో ప్రమాదవశాత్తు కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొంది.

ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడితో పాటు కారులో ప్రయాణిస్తున్న కదిరిగాని కుప్పంకు చెందిన సీనప్ప కుమారుడు మహేష్ (52), కమ్మసంద్రంకు చెందిన జయరామప్ప భార్య రత్నమ్మ(60), సంతోష్ కుమార్తె ఉద్విత (2) తో పాటు ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు ఘటనా స్థలంలో మృతిచెందారు. అలాగే కారులో ప్రయాణిస్తున్న సంతోష్ భార్య సుస్మిత (30), ఆమె కుమారుడు విరాట్ (6), సుజాత (48) కారు డ్రైవర్ సునీల్(28)లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని కోలార్ లోని జాలప్ప మెడికల్ ఆసుపత్రికి తరలించారు. 8నెలల గర్భిణీ అయిన సుస్మిత కడుపులోని పాపను కాపాడేందుకు ఆపరేషన్ చేసినా ఫలితం లేకపోగా పాప మృతిచెందింది. ఆమె మృత్యువుతో పోరాడుతోంది.

ఒకే కుటుంబానికి చెందిన బంధువులందరూ రోడ్డు ప్రమాదానికి గురై ముగ్గురు మృతిచెందడంతో ఆ కుటుంబంలో తీరని విషాదఛాయలు అలముకున్నాయి. ఎక్స్ ప్రెస్ వే లో వాహనాల రాకపోకలకు అనుమతించిన బంగారు పేట - కేజిఎఫ్ మధ్య ఒకే వైపు అటు, ఇటు వచ్చే వాహనాలు వెళ్లి వస్తుండటంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుసోంది. బంగారుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఉద్యమకారులకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలుచెయ్యాలి

– తెలంగాణఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం.



ఖమ్మం, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మయూరి సెంటర్ అమర వీరుల స్మూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకారు డికి 250చ:గ: స్థలాన్ని, 25వేల పెన్షన్ సౌకర్యం, గృహ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయల నగదు లను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం జరిగింది. 33జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు అందరూ తమ తమ జిల్లాల్లో ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమము ద్వారా పోస్ట్ కార్డ్ లను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మానిఫెస్టో లో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి పైన తెల్పిన హామీలను 6గ్యారంటీల క్స్కీమ్ లో పొందుపరచడం జరిగింది . కాబట్టి ఆ హామీలను అమలు చెయ్యాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమము ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ డా"కె.వి.కృష్ణారావు, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం, పెళ్లూరి విజయ్ కుమార్, రవిచంద్ర చౌహాన్, షేక్ నాగుల్ మీరా, షేక్ అబ్బాస్ అలి, బురాన్, ఆసిఫ్, శ్రీనివాస్ నాయక్, బాలిని భాస్కరరెడ్డి, దేవిరెడ్డి విజయ్, భట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేశ్వరావు, రాము గౌడ్, వల్లేపు సోమరాజు, యాకూబ్, గాలి రాము గౌడ్, ఆంకాలు, శ్రీనివాస్, విజయ్, గద్దే వెంకట్రామయ్య, రెడ్డేబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువ..

– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ మార్చి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మనదేశం లోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు '' అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు.జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశం లోకి మూడు లక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్టు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్ట విరుద్ధంగా దేశం లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పు పట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి.అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్టు పేర్కొంది. ట్రంప్ అధికారం లోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్టు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని, కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

మెదక్ జిల్లాలో 3వేల కోళ్ల మృత్యువాత..

భయభ్రాంతులకు గురవుతున్న యజమాని..

మెదక్, మార్చి 3: మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని నాయినీజలాల్ పూర్ గ్రామంలో ఓ కోళ్ల ఫారంలో 3000కోళ్లు మృతించాయి. కోళ్ల ఫారం యజమాని సతీష్ గౌడ్ ఆవేదన చెందుతున్నాడు. శనివారం పదుల సంఖ్యలో మొదలైన కోళ్ల మృత్యువాత ఆదివారం నాటికి ఆ సంఖ్య 100 సంఖ్యలోకి చేరింది. సోమవారం ఉదయం వరకు సుమారు 3000 కోళ్లు మృతిచెందడంతో లక్షల రూపాయల వరకు నష్టపోయామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించి తగిన చర్యలు చేపట్టాలని పౌల్ట్రీఫామ్ యజమాని సతీష్ గౌడ్ కోరారు.

పశుసంవర్ధక శాఖ అధికారులు, కోడి పిల్లలను పంపిణీ చేసిన సూపర్ వైజర్లు వచ్చి కోళ్ల శాంపిల్స్ తీసుకుంటున్నారు.. కోళ్లు చనిపోవడానికి కారణం మాత్రం తెలియడం లేదు. పౌల్ట్రీ ఫార్మ్ యజమాని బర్డ్ ఫ్లూ వచ్చిందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. మృతిచెందిన కోళ్లను ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి అడవిలో గొయ్యితీసి పాతి పెట్టడం జరిగిందని సతీష్ గౌడ్ తెలిపారు. ఈ విషయం కోసం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్యను వివరణ కోరగా జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కు సంబంధించినటువంటి ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.. సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా



హన్మకొండ, మార్చి 3:: మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అధికారిక వెబ్సైట్లో హాల్టికెట్లను అందుబాటులో ఉంచారు. ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు 5 నుంచి ప్రారంభమై 24తో ముగియనున్నాయి. మార్చి 6 నుంచి మొదలయ్యే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 25వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

పరీక్షల నేపథ్యంలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ 18397 మంది విద్యార్థులు, సెకండియర్లో 19480 మొత్తం 37877 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వొకేషనల్ మొదటిసంవత్సరం విద్యార్థులు 1146, రెండో సంవత్సరం విద్యార్థులు 857.. మొత్తం వొకేషనల్ విద్యార్థులు 2103 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.55 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 55 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 42 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్స్, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్ను ఏర్పాటు చేశారు. నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షణ ఉండనుంది. 9 మంది కస్టోడియాన్ని ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ(డీఈసీ) ,ఇద్దరు సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్, ఒక సీనియర్ లెక్చరర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖాధికారి జి. గోపాల్ తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామని.. కమాండ్ కంట్రోల్ హైదరాబాద్ నుంచి ఉండగా హనుమకొండ డీఐఈవో కార్యాలయం నుంచి కంట్రోల్ రూం పనిచేస్తుందని ఆయన వివరించారు.

పొదిల పార్వతి దశదినకర్మలో దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం మార్చి 3 (నేటినిజం ప్రతినిధి) : యాదవ సంఘం నాయకులు పొదిల చిన్న పాపారావు సతీమణి పొదిల పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సోమవారం జరిగిన దశదిన కర్మలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తోడుగా నీడగా ఇన్నాళ్లు తనతో జీవితాన్ని పంచుకొని చివరి దశలో సతీమణిని కోల్పోవడం దురదృష్టకరమని, విచారం వ్యక్తం చేశారు పాపారావును, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, గోసు మధు, తోడేటి లింగరాజు, పొదిల సతీష్, పొదిల తిరపయ్య, పొదిల భూపతి, పల్లపాటి పుల్లారావు, పొదిల బిక్షం, పొదిల పాపారావు, మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, పొదిల రాజు, నవ్య, పొదిల రాము, చిలకల లత శ్రీ, నాగరాజు, మిాగడ అంజయ్య, గడ్డం రామయ్య, తదితర బంధు మిత్రులు పాల్గొన్నారు.

ఆహ్వానం
కుసుమ ధర్మన్న కళాపీఠం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో
కుసుమ ధర్మన్న గారి జయంతి సందర్భంగా
కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవనసాఫల్య పురస్కారాల ప్రదానం
"కుసుమ ధర్మన్న రచనలు - సాహితీ సమాలోచన" &
"కుసుమ ధర్మన్న కవనభేరి" పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం
తేది : 16-03-2025, ఆదివారం, ఉ॥ 9.30 గంటలకు
వేదిక : రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్
పురస్కార గ్రహీతలు
ప్రజావాగ్గేయకారులు, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
శ్రీ గోరేటి వెంకన్న శాసనమండలి సభ్యులు
సభాసామ్రాట్, కళారత్న ప్రఖ్యాత కవి
డా॥ బిక్కి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ఉ॥ 9.30 ని॥ల నుండి మ॥ 1 గంట వరకు
ముఖ్య అతిథి : పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, మాజీ చైర్మన్, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ
సభాధ్యక్షులు : డా॥ కోయి కోటేశ్వరరావు, తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్.
విశిష్ట అతిథులు : శ్రీ కె.శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ ఎడిటర్
డా॥ జల్లి విద్యాధర్, విశ్రాంత ఐ.ఆర్.ఎస్. అధికారి
డా॥ తరపట్ల సత్యనారాయణ, నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమండ్రి
డా॥ ర్యాలి శ్రీనివాస్, తెలుగు శాఖ అధ్యక్షులు, వి.ఎస్.ఎమ్.కళాశాల

ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మిద్దాం

◆ సకలజనులను ఏకం చేస్తూ ప్రగతి సాధిద్దాం

◆ కాపాడుదాం ప్రతి ఊర్లో పండ్ల చెట్టు నాటుదాం

◆పశువుల ప్రాముఖ్యత తెలుసుకొని ప్రతి ఒక్కరు ఆవులను పోశించాలి

◆ఆరోగ్యకరమైన నవ సమాజానికి బంగారు బాటలు వేద్దాం

- రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్

హైదరాబాద్, మార్చి 3:భూమాతను కాపాడుదాం గోమాతను కాపాడుదాం ప్రతి ఊర్లో పండ్ల చెట్టు నాటుదాం ఆరోగ్యకరమైన నవ సమాజానికి బంగారు బాటలు వేద్దాం రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఎంత తింటే అంత బలం ఈరోజు చూసినట్టయితే ఎంత తింటే అన్ని రోగాలు ఎందుకు అనగా రైతులు రసాయనిక ఎరువులతో పంటలు పండిస్తూ పంటలు తిన్న ప్రతివారు అనారోగ్య పాలవుతున్నారు ఇటు మనుషులు రోగ గ్రస్తులు అవుతున్నారని పేర్కొన్నారు. అటుభూమి పాడవతూ జీవం కోల్పోతుంది ఈ అనర్థాలు జరగదు అంటే ప్రతి రైతు రసాయనికేరులకు స్వస్తి పలికి పూర్వీకులు చేసిన సేంద్రియ వ్యవసాయం చేస్తూ ప్రజలను భూమిని కాపాడాలి గో ఆధారిత వ్యవసాయం ద్వారా అంటే పాడిపంట పంటకు పాడే అవసరం కావున పశుసంపదను పెంచుతూ పశువుల బలమూత్రాలు భూమికి ఎంతో బలం భూమి ఎంతో సారవంతమై ఆ సారవంతమైన భూమిలో పండించిన పంటలు తిన్న ప్రతివారు ఆరోగ్యవంతులు అవుతారన్నారు. రైతులు పశుసంపద పెంచుతూ అదేవిధంగా చేను సెల్కాల్లో చిరుధాన్యాలు పండించాలి. అదేవిధంగా పొలాలలో పాత వంగడాలు అనగా పాతవడ్లు పండించాలి హైబ్రిడ్ పంటలకు పూర్తిగా తగ్గించాలి రసాయనికెరువులు వద్దే వద్దు హైబ్రిడ్ పంటలకు రసానికి ఎరువులు అవసరం కావున ఈ రెండిటిని పూర్తిగా నిషేధించాలని అన్నారు.

ఆవులు అంతరించిపోతున్నాయి అందుకే వింత వింత జబ్బులు వస్తున్నాయి పూర్వము పసి సంపద ఎక్కువ ఉండే మన భారత దేశ స్వాతంత్రం వచ్చినప్పుడు మన జనాభా 30 కోట్లు ఆవల సంఖ్య 130 కోట్లు ఈరోజు చూసినట్టయితే మన జనాభా 140 కోట్లు ఆవుల సంఖ్య 20 కోట్లకు పడిపోయింది అందుకే ఇలాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి కావున పశువుల ప్రాముఖ్యత తెలుసుకొని ప్రతి ఒక్కరు ఆవులను పోషిస్తూ సంరక్షిస్తూ కాపాడాలని సూచించారు ప్రతి రైతు దగ్గర ఒక ఆవు ఉంటే 30 ఎకరాల సేద్యం చేయొచ్చు జీవామృతం ద్వారా అలాగే ఆవు నుండి వచ్చే ప్రతి బెనిఫిట్స్ ప్రయోజనాలు ప్రజలు అనుభవిస్తే ఎంతో మేలు జరుగుతుందని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ కొనియాడారు ఆవులు ప్రజల మధ్యలో ఉంటే ఎన్నో శుభములు ఆవు ఎక్కడైతే ఉంటదో అక్కడ ఆక్సిజన్ లెవెల్స్ ఎక్కువ ఉంటాయి పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది ఆవు మలమూత్రల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి కావున మన తెలుగు రెండు రాష్ట్రాల్లో పశుసంపద ఎక్కువ ఉన్న రాష్ట్రాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రైతు సంక్షేమ సేవా సంఘం అందరికీ పిలుపునిస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి ఊర్లో పండ్ల చెట్లు నాటుదాం జనవరి నుండి డిసెంబర్ వరకు వచ్చే ప్రతిఫలాన్ని ప్రతి పౌరుడు వినాలి కావున మన ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో పలు రకాల మంద చెట్లు పెంచుకోవాలి సీజన్ వారిగా వచ్చే ప్రతిఫలంలో ఎన్నో పోషకాలు మన శరీరానికి తగ్గట్టుగా ఆరోగ్యము ఇచ్చే విధంగా ఉంటాయి కావున ప్రతి ఒక్కరు వన సంరక్షణలో భాగంగా పండ్ల చెట్లను ఆరోగ్యానికి అవసరమైన ప్రతి మొక్కలను చెట్లను పెంచడం ద్వారా ఇటు ఆరోగ్యము అటు పర్యావరణము పరిరక్షించబడతాయన్నారు. ఈ పై సూచనలు మనం ప్రతి ఒక్కరూ పాటించవలసిన అవసరము ఎంతైనా ఉంది లేదంటే కొన్ని సంవత్సరాలకు భూమి జీవం కోల్పోయి భూమిమీద విత్తనము మొలకెత్తని ప్రమాదము ఉంది ఎందుకంటే రసాయన ఎరువులు భూమిని అంత పాడు చేస్తున్నాయి అలాగే ఈ రసాయనకేరుల పంటలు తిన్న ప్రతివారు అనారోగ్య పాలై ఆయుష్ దగ్గుతుంది మన పూర్వీకులు 100 సంవత్సరాలకు పైగా జీవించారు ఈరోజు చూసినట్టయితే 40. సంవత్సరాలకి అనారోగ్య పాలవుతున్నాం ఇదే కొనసాగితే మన భావితరాల పిల్లలు 20 సంవత్సరాలకే అనారోగ్య పాలవుతారు పుట్టుకతోనే రోగాలతో జన్మిస్తారు భావితరాలకు భవిష్యత్తు లేకుండా పాడైపోయే పెను ప్రమాదం పొంచి ఉంది కావున ప్రతి ఒక్కరు పౌరుడు లోక కళ్యాణం గురించి అందరూ ఆలోచించి మన రైతు సంక్షేమ సేవా సంఘం సూచనలు పాటిస్తూ మరియు మాకు మీ నుండి సలహాలు సూచనలు సహకారం అందించగలరని రైతు సంక్షేమ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ ప్రతి ఒక్కరికి బాధ్యత గుర్తుచేస్తూ అందరిని కూడా ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అందరికీ మనవి చేస్తున్నానన్నారు.భూమిని కాపాడుదాం పశువులను పెంచిపోసిద్దం పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఊర్లో అన్న చెట్లు నాటుదాం భావితరాలకు ఉజ్జల బంగారు బాటలు తీద్దాం సమాజ సేవ ప్రతి పౌరుని బాధ్యతాలి గుర్తించాలన్నారు. రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మించాలంటే అందరిని భాగస్వాములు చేయాలని ప్రతి నియోజకవర్గంలో ప్రజలను చేతపరచాలని సమావేశాలు ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టింది రెండు సంవత్సరాల్లో ఒక 100 నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ గోశాలల ఉన్న ఆవులను రైతులకు ఉచితంగా ఇప్పిస్తూ కొంతమంది రైతులకు చేను చిలకల్లో పండించే చిరుధాన్యాలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తూ ప్రతి ఊరిలో కూడా పండ్ల చెట్లను నాటించడానికి టీం వర్క్ చేయాలని ప్రజా ప్రతినిధుల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేస్తూ అలాగే మన రైతు సంక్షేమ సేవ సంఘం సభ్యులు అనగా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మండల కమిటీ గ్రామ కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ద్వారా రైతు వేదికలపై సమావేశాలు ఏర్పాటు చేస్తూ రైతులను అన్నదాతలను ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేస్తూ ప్రజలను భాగస్వాములు చేయడానికి శ్రీకారం చుట్టింది రైతు సంక్షేమ సేవా సంఘం ఇందులో సమాజ సేవకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ప్రతివారు అన్నం తినే ప్రతి వ్యక్తి రైతుకు అండగా ఉంటూ సహకరించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. మన రైతు సంక్షేమ సేవ సంఘం ఏ పార్టీలకు అనుకూలం కాదు వ్యతిరేకం రాదు అలాగే కులాలకు మతాలకు అతీతంగా పనిచేస్తది రైతు కోసం మేము సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి మంచి మార్పు జలగాలంటే అది రైతు తోనే సాధ్యం రైతులేంది మెతుకు లేదు వెతుకు లేనిది బ్రతుకు లేదు సకలజీవులకు ఆధారం రైతు అలాంటి రైతును కాపాడుతూ ఆరోగ్యకరమైన లాభదాయకమైన పంటలు పండించడానికి వారికి మనందరి సంపూర్ణ సహకారం ఉండాలి ఆరోగ్యం బాగుండాలంటే మనందరి అండదండలు రైతుకు ఉండాలన్నారు. అలాగే రైతు మంచి ఆరోగ్యకరమైన పంటలు పండించడానికి ప్రభుత్వం కూడా రైతులకు అన్ని విధాల సహకరిస్తే అందరి ఆరోగ్యం బాగుంటది. ఎవరు కూడా అనారోగ్య పాలై కాకుండా ఉంటే ప్రభుత్వా ఖజానా కు కూడా గడ్డి పడదు అంటే అనారోగ్య పల ఉన్నందున వారికి ప్రభుత్వం హాస్పిటల్లో ఖర్చు చేస్తున్న ఆ ఖర్చులు కావు వాటిని రైతుల పంటలకు ప్రోత్సహిస్తే వారు ఆరోగ్య నికి సంబంధించిన పంటలు పండిస్తారుఒక్క అప్పుడు ఎంత తింటే అంత బలం ఇప్పుడు చూసినట్టయితే ఎంత తింటే అన్ని రోగాలు ఎందుకు వస్తున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగోసారి పట్టుబడ్డ వ్యక్తి.. రెండు రోజుల జైలుశిక్ష

హైదరాబాద్, మార్చి 3:మద్యం సేవించి బైక్ నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో నాలుగోసారి పట్టుబడిన ఓ వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.

ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు గత నెల 24న డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మద్యం సేవించి బైక్ నడుపుతూ సింగరేణి కాలనీకి చెందిన ఎం. జగదీశ్(35) పట్టుబడ్డాడు. మద్యం సేవించి వాహనం నడుపుతూ నాలుగోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన జగదీశ్ కోర్టుకు హాజరుకాకుండా నాటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. తప్పించుకు తిరుగుతున్న జగదీశ్‌ను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని ఎల్బీనగర్‌లోని ఆరో ప్రత్యేక మెట్రోపాలిటన్ న్యాయస్థానం జడ్జి ముందు హాజరపరిచారు. మందు బాబు జగదీశ్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ దొంగరి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 440 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారిలో 5 మందికి ట్రాఫిక్ డ్యూటీ, ఇద్దరికీ రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి రూ. 6,37,800 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మసీదుల వద్ద సౌకర్యాలు కల్పిస్తాం : ఎమ్మెల్యే ముఠా గోపాల్

హైదరాబాద్, మార్చి 3: మసీదుల వద్ద సౌకర్యాల కల్పనకు కృషి చేయనున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. సోమవారం ముషీరాబాద్ ఏక్ మినార్ మసీదును సందర్శించి రంజాన్ సందర్భంగా ఏర్పాట్లు తీరును పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. రంజాన్ సందర్భంగా మసీదులు, ప్రార్థన స్థలాల వద్ద వివిధ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మంచినీరు, విద్యుత్తు, రోడ్లు, పారిశుధ్య సమస్యలు తలెత్తలకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ , ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, ఆకుల అరుణ్, ఎయిర్టెల్ రాజు, డి శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీ ఫిలిం సిటీలో ఇంటి స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు : సీపీఎం

హైదరాబాద్, మార్చి 3: రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని సీపీఎం జిల్లా నాయకులు పి. జగన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ముకనూరు గ్రామంలో సోమవారం రామోజీ ఫిలింసిటి ఇంటి స్థలాల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పి.జగన్ మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇంకా ప్రజల ఓపికను పరీక్షించాలనకుంటే అధికారులకు, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 670మంది పేదలకు ఇంటి స్థలాలను కేటాయించి ఇల్లు కట్టుకోవటానికి ప్రొసిడింగ్స్ కూడా ఇచ్చారని.. ఆయన మరణం తర్వాత ఇంటి పట్టాలను అధికారులు తిరిగి తీసుకున్నారని గుర్తుచేశారు. ఇంటి స్థలాలను రామోజీ యాజమాన్యం కబ్జా చేసినా పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికారులు, ప్రభుత్వం రామోజీ యాజమాన్యానికి లొంగిపోయారని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదులక్షల రూపాయలను ఇవ్వాలని, లేని పక్షంలో త్వరలోనే లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి స్థలాలను సీపీఎం నాయకత్వంలో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పది మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కృష్ణ, సువర్ణ, సంతోష, సత్యమ్మ, పద్మ, యాదమ్మ, ఇందిరమ్మ, హబీబా, స్వరూపా, అండాలు తదితరులున్నారు.

వికసితభారతంలో విజ్ఞానధార

- డాక్టర్ భారత రవీందర్ సైన్స్ రచయిత & పర్యావరణనిపుణుడు

హైదరాబాద్, మార్చి 3:భారత దేశంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి 5000 ఏండ్ల చరిత్ర ఉంది . తొలి మానవుడు రాతిపని , వ్యవసాయం , పశుపోషణ , కుండలతయారి చెక్కపని పడవల తయారి , విమానయానం వంటి సాంకేతికలను అభివృద్ధి చేశారు . సున్నా ఆవిష్కరణ చతురస్రాలు దీర్ఘ చతురస్రాల భావనలు బీజ గణితసూత్రాలు ఖగోళ శాస్త్రం అదిబౌతిక శాస్త్రంభావనలు మరియు ఇనుము ఉక్కు ఆవిష్కరణలు వంటివి శాస్త్రసాంకేతికరంగంలో ప్రాచీనభారతదేశం సాధించిన కొన్ని విజయాలు . నేటికి మన విజ్ఞానం సాంప్రదాయ విజ్ఞానం యొక్క శాస్త్రతార్కికంపై ఆధారపడి ఉంది . అయితే 21 వ శతాబ్దంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నిర్మాణాత్మక కార్యకలాపాలకే కాకుండా విద్వంసక ఆవిష్కరణలకు అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతుందంతో మెరుగైన శాస్త్ర సమాజనిర్మాణం కోసం శాంతి అభివృద్ధిలను ఆకాంక్షిస్తూ యునెస్కో నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం నవంబర్ 10న ప్రపంచసైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము . 2024 సంవత్సరంలో గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ అనే ఇతివృత్తంతో జరుపుకొన్నాము . గ్రీన్ ఎకానమి డిజిటల్ ఎకానమిలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిశోధనాత్మక శాస్త్రీయ సమాజాన్ని అభివృద్ధి పరచాలని యునెస్కో తాజాగా వరల్డ్ సైన్స్ రిపోర్ట్ లో తెలిపిన విషయం విదితమే . ప్రముఖ భారతీయ బౌతికశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28 రామన్ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా మన దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించుకొంటున్నాము . ఈ ఏడాది " వికసిత భారత్ -2047 కోసం సైన్స్ మరియు అవిష్కరణలలో ప్రపంచనాయకత్వం కోసం భారతీయయువతకు సాధికారత కల్పించడం " అనే నినాదంతో జాతీయవిజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము . నిత్యజీవితంలో శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి పాఠశాలస్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు పరిశోధకులలో ప్రజలలో సైన్స్ పట్ల ఆసక్తి అనురక్తులను పెంపొందించడానికి కేంద్రప్రభుత్వ డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ మరియు పలు జాతీయపరిశోధనసంస్థల అధ్వర్యం లోఅనేకకార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి . ఈ పరిశోధనాకార్యక్రమాల అంతిమలక్ష్యం విశ్వాసాలతో పోరాటం కాదు వాస్తవాలను ఆవిష్కరించడం అని గమనించాలి .

మన దేశంలో మొదటిసారిగా భారత ప్రభుత్వం 1958 సంవత్సరంలో అనంతరం 1983 , 2003 , 2013 సంవత్సరాల్లో జాతీయ సైన్సు విధానాలను ప్రకటించి సైన్స్ ను ప్రోత్సహించింది . 2013 వ సంవత్సరంలో లో సైన్సు-టెక్నాలజీ- ఇన్నోవేషన్ -2013 పాలసీని ప్రవేశపెట్టి 2020 నాటికి శాస్త్రసాంకేతికరంగంలో తొలి ఐదు దేశాల్లో ఒకటిగా నిలబడాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగింది . కోవిడ్-19 నేపథ్యంలో 2020 లో సైన్స్-టెక్నాలజీ ?ఇన్నోవేషన్ -2020 అను నూతన సైన్స్ పాలసీని కేంద్రం ప్రవేశపెట్టి ఆత్మనిర్భర్ భారత్ లో కీలకాంశాలైన సమ్మిళిత వృద్ధి , సుస్థిర పర్యావరణం , ఆరోగ్యసంరక్షణల కొరకు కృషి సల్పుతున్నది . మన దేశం సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు బయో టెక్నాలజీ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించడానికి , ఆవిష్కరణ పరిశోధన స్థిరమైన అభివృద్ధిలో గ్లోబల్ లీడర్ ఎదగాలనే లక్ష్యంతో బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ , ఎన్విరాన్మెంట్ అండ్ ఎంప్లాయ్ మెంట్ (బయో ఈ-3)మరియు విజ్ఞాన్ ధార అను రెండు మెగాబెంచ్ మార్క్ శాస్త్ర సాంకేతిక పథకాలను ఆగస్టు -2024 లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది . విజ్ఞాన్ ధార పథకం దేశంలో ప్రధానంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అవస్థాపన పరిశోధన అవిష్కరణలను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది . విజ్ఞాన్ ధారతో విశేషప్రగతి :

విజ్ఞాన్ ధార అనేది శాస్త్రీయపరిశోధన , ఆవిష్కరణలు మరియు సాంకేతిక అభివృద్ధిని మరియు సైన్స్ , టెక్నాలజీ , ఇన్నోవేషన్లను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఒక సమగ్రమైన ప్రగతిశీల ఏకీకృత విలీన పథకం . 1 సైన్స్ అండ్ టెక్నాలజీ , ఇన్స్టిట్యూషనల్ అండ్ హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్ 2 . రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ 3. ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ అను మూడు కేంద్రీయ శాస్త్ర సాంకేతిక గొడుగు పథకాల విలీనంతో ఏర్పడ్డ ఏకీకృత పథకమే విజ్ఞాన్ ధార కార్యక్రమం . 2024 ఆగస్టులో అమోదించబడిన ఈ మెగా కార్యక్రమం కేంద్ర విజ్ఞానశాస్త్ర మరియు టెక్నాలజీ విభాగం అధ్వర్యంలో అమలు చేయబడుతుంది . ఇది సైద్ధాంతిక జ్ఞానం మరియు సామజిక ఆచరణాత్మక అనువర్తనంల మద్య అంతరాన్ని తగ్గించడం , యువతలో శాస్త్రీయ విచారణ మరియు ఆవిష్కరణల సాంస్కృతిక పునాదులను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది . దేశంలో శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని నవకల్పనల సంబధితవ్యవస్థలను బలపరిచే దిశలో సైన్స్ మరియు టెక్నాలజీ తాలుకు సామర్థ్యనిర్మాణంతో పాటు పరిశోధన నవకల్పన మరియు సాంకేతిక వికాసాలను వినియోగించడం విజ్ఞాన్ ధార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం . ఈ కార్యక్రమం అమలుకు 15 వ ఆర్థిక సంఘం కాలం 2021- 22 నుండి 2025- 26 వరకు 10579.84 కోట్ల రూపాయలు ప్రతిపాదిత వ్యయంగా ఉంది . ఈ పథకం అమలులో భాగంగా విద్యాసంస్థలో సకల సదుపాయాలతో కూడిన పరిశోధన - అభివృద్ధి ప్రయోగశాలలు మరిన్ని ఏర్పాటవుతాయి .

పాఠశాల స్థాయి ప్రాజెక్ట్ ల నుండి ఉన్నతవిద్య వరకు సైన్స్ అండ్ టెక్నాలజిలో ఆసక్తి , నైపుణ్యాలను పెంపొందించడానికి శాస్త్రప్రదర్శనలు శాస్త్రఉత్సవాలు వర్క్ షాప్స్ పోటీలు కాన్ఫరెన్స్ లు పబ్లిక్ లెక్చర్స్ ఉపాధ్యాయశిక్షణ , స్కాలర్ షిప్స్ వంటి కార్యకలాపాలకు విజ్ఞాన్ ధార సపోర్ట్ చేస్తుంది . స్టార్టప్ లకు మద్దతునిస్తుంది . అధునాతన మౌలికపరిశోధనను ప్రోత్సహిస్తుంది . యువ పరిశోధకులకు , శాస్త్రవేత్తలకు పరిశోధనా గ్రాంట్లను ,స్కాలర్షిప్స్ అందజేస్తుంది . చంద్రయాన్-3 వంటి అరుదైన పరిశోధనలతో విశేషప్రతిభ కనబరచిన యువశాస్త్రవేత్తలకు విజ్ఞాన్ యువ , విజ్ఞాన్ రత్న రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలను ప్రధానంచేస్తుంది . శక్తి జలం పర్యావరణం వంటి రంగాలలో సాధించిన విజయాలను మానవజాతి ప్రయోజనకారిగా ఉండేటట్లు మలుస్తుంది . మహిళల భాగస్వామ్యాన్ని, లింగ సమానత్వాన్ని పెంచేందుకు ఏకోన్ముఖ ప్రయాసలను చేపడుతుంది .

రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయం : పటోళ్ల కార్తీక్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 3: రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయమని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని స్పష్టం చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కృష్ణగౌడ్ తో పాటు పలువురు యువకులు నాయకులు పెద్ద ఎత్తున కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం పటోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి వక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గ్రహిస్తున్నారని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. త్వరలో రాజేంద్రనగర్‌లో ఇతర పార్టీలకు తావు లేకుండా పోతుందని అన్నారు.

కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం: రావుల కోల నాగరాజు.

నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీపై విరక్తి చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నాని పేర్కొన్నారు. రానున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కార్తీక్ రెడ్డి ని రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచంలోనే అత్యంత అరుదైన ఫీట్.. వెయ్యి మంది విద్యార్థినులతో జానపద నృత్యం..!

హైదరాబాద్, మార్చి 3: క్రివీ ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని కస్తూర్బా మహిళ డిగ్రీ పీజీ కాలేజీ ఆవరణలో వెయ్యి మంది విద్యార్థినులతో తెలంగాణ జానపద నృత్య కార్యక్రమాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వేద కీర్తి తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో వేద కీర్తి మాట్లాడుతూ.. సేవ్ గర్ల్ చైల్డ్ అవగాహన కార

తక్కువ బడ్జెట్‌తో విడుదలై రికార్డులు కొల్లగొట్టిన అనోరా

న్యూఢిల్లీ, మార్చి 3: సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ . ఈ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.

ఈ ప్రతిష్టాత్మక ఆస్కార్ వేడుకల్లో 'అనోరా' అనే రొమాంటిక్ చిత్రం పేరు మార్మోగిపోయింది. ఆస్కార్ వేదికపై దాదాపు ఐదు విభాగాల్లో విజయాన్ని అందుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో పురస్కారాలను అందుకుంది. 'రెడ్ రాకెట్', 'ది ఫ్లోరిడా ప్రాజెక్ట్' వంటి చిత్రాలను తీసిన సీన్ బేకర్ 'అనోరా'కు దర్శకత్వం వహించారు. మైకీ మ్యాడిసన్ , మార్క్ ఎడిల్జియన్, యురా బోరిసావ్ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాది అక్టోబర్ నెలలో ఇది విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది.

ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లిపోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా.. అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు (మన భారత కరెన్సీలో దాదాపు రూ.358కోట్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.

ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు విజయం

అమరావతి, మార్చి 3:టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు విజయం సాధించారు. ఆయనకు శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 50 శాతం పైగా ఓట్లు రావడం తో ఈ స్థానాన్నికైవసం చేసుకున్నారు.

తొలి ప్రాధాన్యత లెక్కింపులోపీ ఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడుకు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి.ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు.

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తి కావడం తో విజేతను ప్రకటించారు.

డాక్టర్ గాయత్రి దేవికి రుషి పీఠం పురస్కార ప్రదానం

హైదరాబాద్, మార్చి 3: పద్మారావు నగర్‌లోని కౌతా కామకోటి కల్యాణ నిలయంలో రుషి పీఠం పురస్కార ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. రుషిపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. భారతదేశంలో సనాతన ధర్మాన్ని, దాని ఔన్నత్యాన్ని పరిరక్షించుకోవడం, భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆయుర్వేద వైద్యం విధానం అత్యంత పురాతనమైనదని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షణ కోసం రుషి పీఠం చేపడుతున్న ప్రోత్సాహక కార్యక్రమాలను ఆయన అభినందించారు.

రుషిపీఠం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ సామవేదం షణ్ముఖ శర్మ మాట్లాడుతూ.. 1999లో ఏర్పాటైన రుషి పీఠం ద్వారా ఆధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక, సాహిత్య, సేవా రంగాలలో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి, పురస్కారాలను ప్రతి ఏటా అందిస్తున్నామని తెలిపారు. చిన్నారులకు సంస్కృత భాషా బోధన, భగవద్గీత పఠనం, సౌందర్య లహరి తరగతులు, గో సేవ, వేద విద్య సేవ, వైద్య శిబిరాల నిర్వహణ లాంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు, రచయిత్రి డాక్టర్ అల్లంరాజు గాయత్రీ దేవి, దంపతులకు రుషి పీఠం 2024 పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వివిఎస్ రామశాస్త్రి, గుజరాత్ లోని ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. విద్యానాథ్, రుషి పీఠం ట్రస్టీ మారేపల్లి సూర్యనారాయణ, సభ్యులు ఆంజనేయ శాస్త్రి, రాధాకృష్ణ, నారాయణరావు, రమణమూర్తి, పుల్లయ్య శర్మ, మల్లాది ప్రసాద్, మురళీకృష్ణ, అమర్‌నాథ్, హనుమంతరావు, వేణుగోపాల్, శాస్త్రి, శర్మ సిద్ధారెడ్డి, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

సద్గుణాలే 'సక్సెస్'కు రాచబాటలు

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, కవి, రచయిత, కాలమిస్ట్

హైదరాబాద్, మార్చి 3:ప్రతి వ్యక్తి తన జీవితంలో ఎదిగి 'సక్సెస్' శిఖరానికి చేరడానికి నిచ్చెన మెట్లుగా మన సద్గుణ సంపదలు దోహదపడతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, కవి, పాఠ్య పుస్తక రచయిత, కాలమిస్ట్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు చీర్లవంచ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో గోల్డెన్ శాతవాహన లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన పరీక్షల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మన ఉన్నత వ్యక్తిత్వమే మన ఎదుగుదలకు ఇంధనంగా వినియోగపడుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేసిన వారికి అద్భుతమైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. చెడు అలవాట్లు మన భవిష్యత్తును నాశనం చేస్తాయని, మంచి అలవాట్లతో ఉత్తమ వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎదగడానికి పేదరికం అడ్డుకాదని, పేదలకే ఎదగాలనే కసి ఉంటుందని, ఆ కసిని కృషిగా మార్చుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. పుస్తక పఠనాన్ని మంచి అలవాటుగా జీవితాంతం కొనసాగించిన వారు మేధావిగా గౌరవించబడతారని గుర్తు చేశారు. పాఠశాల హెచ్ఎం మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లయన్ శంకర్, ఏ వి ఎస్ రాజులు మాట్లాడుతూ విద్యార్థులకు దిశ నిర్దేశనం చేశారు. రానున్న పరీక్షల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా తన రాసిన పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపాల్, సభాధ్యక్షుడు మల్లేశం చేతుల మీదుగా గ్రంథాలయానికి అందజేశారు.

ఏసీబీ సోదాలు.. పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్..

నిజామాబాద్, మార్చి 3:నిజామాబాద్ జిల్లాలోని అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇవాళ ఉదయం ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడం కలకలం రేపింది. సబ్ రిజిస్ట్రార్ రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రస్తుతం ఇంకా తనిఖీలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు త్వరలోనే వెల్లడించనున్నారు.

ఒక్క హామీ కూడా నెరవేర్చని ముఖ్యమంత్రి- సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, మార్చి 3:ఇబడంపేట, మార్చి 3: ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలో వివాహిత అనుమానాస్పద మృతి

హైదరాబాద్, మార్చి 3: మలక్‌పేటలో విషాదం చోటు చేసుకుంది. జమున టవర్స్‌లో నివాసం ఉంటున్న సింగం శిరీష అనుమానస్పద స్థితిలో మృతి చెందింది మృతురాలి భర్త వినయ్ కుమార్ గుండెపోటుతో చనిపోయిందని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చాడు. అత్తమామలు, మృతురాలి కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు చేరకముందే మృతదేహాన్ని సొంత గ్రామం శ్రీశైలం సమీపంలో దోమల పెంటకు అంబులెన్సులో తరలిస్తుండగా సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో కొట్టి చంపి.. గుండెపోటుగా చెప్తున్నారని మృతురాలి కుటుంబసభ్యులు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నంది లింక్ కాలువ పూర్తిలో ఎమ్మెల్యే లక్ష్మణ్ నిర్లక్ష్యం..బీఆర్ఎస్ నేత ఈశ్వర్

కరీంనగర్, మార్చి 3: ధర్మారం, మార్చి3: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో యాసంగిలో సాగుచేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ అర్థంతరంగా నిలిచిపోయిందన్నారు. ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలలోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నేతలతో కలిసి ఆయన సందర్శించారు. రిజర్వాయర్ నుంచి ప్రారంభమైన లింక్ కాలువ తూముతోపాటు కాలువను ఆయన పరిశీలించారు.

లింక్ కాలువ వద్ద సోమవారం ఈశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ సహకారంతో మూడేండ్ల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండల చివరి గ్రామాలకు సాగునీటిని సరఫరా చేయడానికి రూ.13 కోట్లుమంజూరు చేయించామని తెలిపారు. ఈ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి 2.5 కిమీ దూరం వరకూ లింకు కాలువ పనులు ప్రారంభించామని, దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు.

ఈ కాలువ నిర్మాణం పూర్తికి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రద్ధ వహించడం లేదని ఈశ్వర్ ఆరోపించారు. ఈ కాలువ నిర్మాణం పూర్తయితే ధర్మారం మండల కేంద్రంతో పాటు ఎండపల్లి, వెల్గటూరు మండలాల్లో చివరి ఆయకట్టు ప్రాంతానికి పూర్తిస్థాయిలో నీరందితే పంటలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. మల్లాపూర్ డిస్ట్రిబ్యూటర్ నుంచి వచ్చే ఎస్సారెస్పీ డి 83/బీ కాలువ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు. స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు సాగు నీటిని అందించడానికి ఈ లింకు కాలువ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కొద్దిపాటి కాలువ నిర్మాణం పూర్తికి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఎందుకు శ్రద్ధ వహించడం లేదని ప్రశ్నించారు.

ఈ లింకు కాలువ చేపట్టవద్దని గతంలోని ఓసారి లక్ష్మణ్ కుమార్ ప్రజావాణిలో కలెక్టర్‌కుఫిర్యాదు చేశాడని ఆ దురుద్దేశంతోనే ఈ కాలువ నిర్మాణం పూర్తి చేయడంలో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ఈశ్వర్ ధ్వజమెత్తారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ లింక్ కాలువ నిర్మాణం తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. అలాగే సారంగాపూర్ మండలం రోళ్ల వాగు ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తే.. తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నాడని లక్ష్మణ్ కుమార్ ఎదురుదాడి చేశాడని ఈశ్వర్ వివరించారు. రోళ్ల వాగు ప్రాజెక్టును పూర్తి చేసే ఉద్దేశం లక్ష్మణ్ కుమార్‌కు అసలే లేదన్నారు. దీనిపై ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌తో దాని పరిస్థితిపై సమీక్ష కూడా నిర్వహించే లేదని మండిపడ్డారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా..
'టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్' ప్రారంభం

హైదరాబాద్, మార్చి 3:మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్, ఎంఎస్డీ ఫార్మాస్యూటికల్స్ సంయుక్తంగా 'టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. భారత్‌లో 2022లో 1.5 లక్షలకు పైగా కొత్త హెచ్పీవీ సంబంధిత క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. సర్వైకల్ క్యాన్సర్ భారతీయ మహిళల్లో రెండో అత్యధిక క్యాన్సర్ కారణంగా నిలిచింది. ఈ అనారోగ్య సమస్యల నేపథ్యంలో బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ మహితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

గైనకాలజిస్టును కలవడం, హెచ్పీవీ వ్యాక్సిన్ వంటి టీకాల సమాచారం తెలుసుకోవడం, స్క్రీనింగ్, నిరోధక చర్యలు పాటించడం ద్వారా మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఇది కేవలం చికిత్స కాదని, భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండేందుకు ముందుగా తీసుకోవాల్సిన చర్యల కూడా అన్నారు.

ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ పద్మిని శిల్ప మాట్లాడుతూ ప్రతి మహిళ తనను తాను రక్షించుకునే శక్తిని కలిగి ఉందన్నారు. ముఖ్యంగా హెచ్పీవీ వ్యాక్సినేషన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల హెచ్పీవీ సంబంధిత వ్యాధులు, గర్భాశయ, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని నివారించవచ్చన్నారు. గైనకాలజిస్టును ప్రతి ఏడాది కలవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చేయాలన్నారు. లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం ఉత్తమం అన్నారు. ఈ చిన్నపాటి చర్యలు మహిళల ఆరోగ్యాన్ని గొప్పగా రక్షించగలవన్నారు. అందుకే ప్రతి మహిళా ముందడుగు వేయాలన్నారు. ఆరోగ్య భద్రత కోసం, భవిష్యత్తును సంరక్షించుకునేందుకు వైద్యులను సంప్రదించాలని కోరారు.

ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ & చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి, గైనకాలజీ, లాప్రోస్కోపీ & రోబోటిక్ సర్జన్ డాక్టర్ జాస్మిన్ రాథ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా సాధారణం అన్నారు. కానీ శరీరంలో మార్పులను గమనించడం, నివారణా చర్యలు తెలుసుకోవడం, ఏటా వైద్య పరీక్షలు చేయించుకోవడం, స్క్రీనింగ్‌లో పాల్గొనడం ద్వారా మన ఆరోగ్యంపై గొప్ప ప్రభావం చూపించగలం అన్నారు. ఈరోజే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమమైన నిర్ణయం అవుతుందన్నారు.

గైనకాలజిస్టుల సిఫారసులు..

12 నుంచి 16 ఏళ్ల మధ్య వయస్సు వచ్చిన అమ్మాయిలు గైనకాలజిస్టును సందర్శించాలి. నెలసరి ప్రారంభం అయినా, కాకపోయినా ప్రతి సంవత్సరం వైద్యుడి వద్ద తనిఖీలు చేయించుకోవడం మంచిది. ప్రతి మహిళా తనకు అవసరమైన టీకాల వివరాలు తెలుసుకోవాలి. తల్లి అయిన వారు తమ పిల్లల టీకా షెడ్యూల్‌ను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. హాని కలిగించే వ్యాధుల బారిన పడక ముందే రక్షణ తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా హెచ్పీవీ వ్యాక్సిన్, ఎంఎంఆర్, హెపటైటిస్ బీ, వరిసెల్లా వంటి టీకాలు తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు. అవసరమైన ఆరోగ్య పరీక్షల గురించి డాక్టర్‌తో మాట్లాడడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చు. పాప్ స్మియర్, బ్రెస్ట్ స్క్రీనింగ్ వంటి పద్ధతుల